GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

చందా వివరాలు:
సంవత్సరమునకు రు. 25-0-0
అర్ధ " 13-0-0
మూడుమాసాలకు 6-12-0

సంపుటము 11
సంచిక 44
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైదరాబాద్ 21-2-1957 గురువారము

తెలంగాణ జాతీయ దినపత్రిక

Estd 1925. RegH45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

అమ్మకమునకు
విద్యాశాఖాధికారికి పాఠశాలల నుండి నమర్పించ వలసిన నెలసరి వార్షిక ఫారములు (తెఖ్తా మాహనా) ఇంగ్లీషు భాషలో మా వద్ద దొరుకును.
మేనేజరు
గోలకొండ పత్రిక.

10/2/17

'అనేక పార్టీలుండటం ప్రమాదకరం, దేశం బలహీనమౌతుంది'

కొన్నిదేశాలు హానిని తలపెట్టిన ఈతరుణంలో సుస్థిర ప్రభుత్వంఅవసరం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ జి. ఎం. త్రివేది ఫిబ్రవరి 14న శతాబ్ది నిజామాబాద్ జిల్లా కాన్సువాడకర్ద గ్రామీణ ఆస్పత్రి మరియు కాన్పుల చరిత్రలను కేంద్రాన్ని సందర్శించారు. ఆ కేంద్రంలోని శిక్షణలో గవర్నర్ ప్రసంగిస్తుండటం ఈ ఫోటోలో చూడవచ్చు.

తెలంగాణ మందు ఎన్నికల రంగం

ఇద్దరు స్వతంత్రుల ఉపసంహరణ: తాజా పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్ 20

రాజన్నపేటనుండి స్వతంత్ర అభ్యర్థి శ్రీ పుల్లారెడ్డి ఖమ్మంనుండి శ్రీ గుప్త మూర్తి అను మరో స్వతంత్ర ఎన్నికల రంగంనుండి ఉపసంహరించుకొనడంతో ఆంధ్ర శాసనసభకు జరుగబోయే ఎన్నికలకు కావలసిన 108 స్థానాలకు 304 గురు పోటీకి మిగిలారు.

లోకసభకు ఎన్నికలకు కావలసిన 39 స్థానాలకు 109 మంది పోటీ పడుతూ మిగిలారు. వీరిలో కాంగ్రెస్ వారు 33, కమ్యూనిస్టులు 14, పి-డి-ఎఫ్ 8, పి-ఎస్-పి 6, ప్రజా పార్టీ 3, షెడ్యూల్డు క్యాస్టు ఫెడరేషన్ 1, జనసంఘం 1, స్వతంత్రులు 40 మంది ఆర్గనైజ్ చేయబడిన పార్టీలు ఉన్నారు.

103 అసెంబ్లీ స్థానాలకూ (భద్రాచలం, ప్రొద్దుటూరు ఉప ఎన్నికలతోసహా) కాంగ్రెసు 103, కమ్యూనిస్టుపార్టీ 1, పి-డి-ఎఫ్ 64, ప్రజా సోషలిస్టుపార్టీ 27, ప్రజా పార్టీ 8, సోషలిస్టుపార్టీ 14, జనసంఘం 2, పి-అండ్-బ్ల్యూ పార్టీ 4, జిమ్మ జాతి సంఘం 2, స్వతంత్రులు 79 మంది పోటీచేస్తున్నారు.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. సుబ్బారావు పత్రికా ప్రతినిధులకు కొన్ని నియోజక వర్గాలలో పొల్లడి చేయబడిన తేదీలన్నీ ముందుగానే ఓట్ల లెక్కింపు జరుపబడుచున్నవి ఇవి అయా రిటర్నింగ్ అధికారులకు ఇప్పటికే విడిచేయబడినదని తెలిపారు.

పత్రికా సంపాదకునికి శిక్ష

హైదరాబాద్, ఫిబ్ 20

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహారాష్ట్ర దామ్ పత్రిక సంపాదకుడు కైలాసలాల్ దీక్షిత్‌కు నగర మెజిస్ట్రేటు ఐ.పి.సి. 153 సెక్షన్ క్రింద నాలుగు నెలల జైలుశిక్ష, 400 రూపాయలజరిమానా విధించారు. శిక్షను తమ పత్రికలో వర్గ విద్వేషాన్ని పురికొల్పే వార్తను ప్రచురించినందుకుగాను ఈ శిక్ష వేయబడినది.

సుస్థిర ప్రభుత్వానికి కాంగ్రెసుకే ఓటు వేయాలి

శ్రీ రాజారామేశ్వరరావుగారి ఉద్ఘాటన

(స్వ-వి)

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20

నడిగాడు గ్రామం మాడ్‌నగరం నియోజకవర్గంలో చేసిన 17వ తేదీ యిక్కడ మిరలహిరంగసభలో శ్రీ రాజారామేశ్వరరావు మహబూబ్‌నగర్ జిల్లా లోకసభ అభ్యర్థి కాంగ్రెసు సంస్థ ఆశయాలు, కాంగ్రెసు ప్రభుత్వం చేసినపనులు, వ్యతిరేక పంచవర్ష ప్రణాళికలో చేయతలపెట్టిన పనులు వివరిస్తూ ప్రణాళిక అమలుకు గాను మనకు విదేశాలు కోట్లకొలది ఋణం ఎలా యిస్తున్నవి- ఎందుకు యిస్తున్నవి తెలిపారు- మన నిధియ తాలనుబట్టి సహాయకత్వాన్ని బట్టి ఈ పనులకు అని భారతదేశం లో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలంటే కాంగ్రెసును బలపరిచి, కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని అన్నారు- తమవంటి ప్రజలు కాంగ్రెసుకే తమ ఓటు వేయగలమని తెలిపారు.

పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు

హైదరాబాద్, ఫిబ్ 20

పీసైడింగ్ మరియు పోలింగ్ ఆఫీసర్లకు ప్రెసిడింగ్ తరగతులు ఫిల్మ్ ప్రదర్శనంతోసహా నయాపూల్ వద్ద కలెక్టరేట్ టాకీసులో 1957 ఫిబ్రవరి 21, 22, 23 తేదీలలో నాలుగు నుండి 3 గంటలవరకు ఏర్పాటు చేయబడినవి.

మరి 8 మంది సస్పెన్షన్

అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేక ప్రచారం చేస్తున్నందుకు

హైదరాబాద్, ఫిబ్ 20

వచ్చే ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న శ్రీ తిమ్మారెడ్డి (గద్వాల), పి. కాయిరెడ్డి (సుల్తానాబాద్), కె. వైకుంఠరెడ్డి (బిల్వదండి) లను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సస్పెండ్ చేశారు.

కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు చెప్పబడిన మెదక్ జిల్లా కాంగ్రెసువాదులు 10 మందికి తమపై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోరాదో తెలియజేయవలసిందిగా నోటీసులు యివ్వబడినవి.

నంగారెడ్డి తాలూకాలో కొందరు కాళ్యతగల కాంగ్రెసువాదులు అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. వారిలో స్వతంత్ర అభ్యర్థుల్ని బలపరుస్తున్న శ్రీ బద్దం నారాయణరెడ్డి (శంకరపల్లి), శ్రీ సిద్ధాపురం నరసింహారెడ్డి (సంగారెడ్డి) మరియు పి.సి.సి. అభ్యర్థులు సస్పెండ్ చేశారు.

నంగారెడ్డి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్. నర్సింహారెడ్డి, నరసాపేట కిట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పొట్టిపల్లి సోమప్ప, శ్రీ కాలకృష్ణారెడ్డి (శంకరపల్లి) కూడ స్వతంత్ర అభ్యర్థుల్ని బలపరుస్తున్నందుకు సస్పెండ్ చేయబడ్డారు.

కమ్యూనిస్టుపార్టీ విధానాలు దేశానికి అనర్థదాయకం

పార్టీకి రాజీనామాయిస్తూ శ్రీమల్లెలవెంకటేశ్వరరావుప్రకటన

తెలంగాణప్రజలు ఈ ప్రకటనను గమనించాలని శ్రీ నరోత్తమరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 20

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి నరోత్తమరెడ్డిగారిలా ప్రస్తావించారు: కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ మల్లెల వెంకటేశ్వరరావుగారు పార్టీకి రాజీనామా యిస్తూ చేసిన ప్రకటన గమనించగల్గాను. వీరు మధిర తాలూకా లక్ష్మీపురం వాస్తవ్యులు. ఇప్పటికి 13 సంవత్సరాలనుండి కమ్యూనిస్టుపార్టీలో పనిచేస్తున్నారు. తాలూకా కమిటీ మరియు జిల్లా కమిటీల సభ్యులుగా పనిచేసి కమ్యూనిస్టుపార్టీ పోరాట కార్యక్రమంలో ప్రముఖ పాత్ర వహించినారు. పార్టీ కార్యకర్తగా పది సంవత్సరాల నిండాన్య జీవితము గడిపినారు.

ప్రస్తుతము కమ్యూనిస్టుపార్టీ విధానాలతో యేకీభవించలేక పార్టీ యొక్క రాజకీయసంధాలోనుగెల్తి పార్టీకి రాజీనామా నిచ్చారు. తమ రాజీనామా లేఖలో వారు తెలిపిన సంగతులు ప్రజలు గమనించి ఆలోచించదగియున్నవి. ప్రజలు పార్టీకపటతను తమవి కమ్యూనిస్టుపార్టీ విధానాలనూర్చి కమ్యూనిస్టు కార్యకర్తలలోనే రెండు వంటి భావాలు వ్యాపించి యున్నవో తెలుసుకొనవచ్చును. దేశానికి కమ్యూనిస్టుపార్టీ విధానాలు అనర్థదాయకములని విశ్వసించి యీ ప్రకటన నిరూపిస్తున్నది.

శ్రీ వెంకటేశ్వరరావు

ప్రకటన

ఖమ్మం జిల్లా మధిర తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మల్లెల వెంకటేశ్వరరావు ఆపార్టీకి రాజీనామాయిస్తూ చేసినప్రకటనలోయిలా పేర్కొన్నారు:

"నేను గత 13 సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడను. కొంత కాలమునుండి కమ్యూనిస్టుపార్టీ రాజకీయాలతో విసుగెత్తిపోయాను. ఎన్నికలు సమీపించుచున్నాయి. ప్రజలు పవిత్రమగు తమ ఓటుహక్కును ఉపయోగించబోతున్నారు. నేను నమ్మిన విషయంను బహిరంగంలో ప్రజల ముందుంచడము నా విధ్యుక్తధర్మంగా భావించుచున్నాను.

ప్రధాని నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెసు ప్రభుత్వం దేశపురోభివృద్ధికి ఎంతోకృషిచేసింది-

"మనదేశం ఎంత సత్వరాభివృద్ధి పొందుతుందో, ప్రపంచములో అంత తొందరగా శాంతి సుస్థిరముగా స్థాపించబడుతుంది. అందరు పొర్కుపై యున్నారు అని భావిస్తున్నారు. అందుకే యీనాడు, నెహ్రూ)ను అనగా కాంగ్రెసును బలపర్చ వలసిన ఆగత్యముంది.

"మిత్రులకు నా మనవి. కమ్యూనిస్టుపార్టీద్వారా సోషలిజము వస్తుందని కలలు గనకండి. ఎండమావుల్లో దప్పి తీర్చుకొనుట లాంటిదానయము మన మిత్రులని మీ పెత్తు రాజకీయాలు. వాస్తవికతను తెలుసుకోవడం కుక్కతోకబట్టిగోదావరి యీదడము దుస్తరము. కాన ఏ సోషలిజము కొరకైతే మనము అనేక సంవత్సరాలుగా, కుక్కవోని సాహసముతో నిర్విరామ కృషి గావించామో వచ్చామో, ఆ సోషలిజమును కమ్యూనిస్టుపార్టీ పంథాద్వారా సాధించడము దుష్కరము అని గ్రహించి, యీ తరుణమున పార్టీకి రాజీనామాను అందజేస్తూ, దేశభక్తులైన నా మిత్రులందరిని యీ నా పద్ధతినే అనుసరించ మనవిచేస్తున్నాను.

రాష్ట్ర ప్రజలకును, ముఖ్యముగా ఖమ్మంజిల్లా ప్రజలకును యీ సమయములో నా మనవి ఇదే.

దూరదృష్టిలేని కమ్యూనిస్టుపార్టీ పంథా వల్లను, ఎత్తుగడలవల్లను, మీరంతా అనేక యిబ్బందులకు గురియయ్యారు. ముఖ్యంగా సాయుధ పోరాటపు రోజుల్లో అనేక కష్టనష్టాలు బలి అయినాయి. మొత్తం ప్రజా జీవితమంతా నానా బీభత్సమయింది. ఆ గాలిలో కొట్టుకపోయి నాడంతుకూడ నే నన్నో ఘోరాలకు పాల్పడ్డాను. అది నా వ్యక్తిగతమైన దోషం ఏమాత్రంగాదు. పార్టీ ప్రజలు క్షమించుదురుగాక! అదుపాలే వన్నుకండ్లు తెరిపించాయి. అర్థరుచులేని ఒక తప్పుడు రాజకీయ పంథాను, వీరోచితముగా వర్ణించుతూ కమ్యూనిస్టుపార్టీ తన ప్రతిష్ఠను నిలబెట్టుకొన జూస్తూవుంది. మీ యందరికి అది భయంకర స్వప్నాలు. ఆశాభంగాయాలు యింకా మరచిపోయి వుండరు. ఇపుడు మరల విదేశీ పీరబ్యాక్షవరాల నన్నింటిని యిస్తామంటూ ప్రజల ముందుకు కమ్యూనిస్టుపార్టీ వస్తూవుంది. గుర్రిడ్డిగాడు మార్గదర్శకుడు కాగలడనుకొనాలా? ఎప్పుడూ ఏవో పెద్ద పెద్ద తప్పులు చేస్తూ, చెంపలు వాయించుకుంటూ, ఆయన తన భవిష్యత్తులో ఏమి అవుతుందో తెల్సికోలేని కమ్యూనిస్టు

(4వ పేజీ చూడుడు.)

కాంగ్రెసుకే దానిని నెలకొల్పగల సమర్థతఉన్నదని నెహ్రూ

అలహాబాదు, ఫిబ్రవరి 20

దేశాభ్యున్నతికి ఐక్యతలో పనిచేసి దానిబలాన్ని పెంపొందించడానికి జరిగేకృషి విఫలమైతే భారతదేశానికి హాని కలిగించాలని ఎదురుచూస్తున్న దురాలోచనగల దేశాలవన్నాగానికి గురిఅవుతుందని ప్రధానినెహ్రూ నేడిక్కడ ప్రకటించారు. దీక్షశాలసేవా, త్యాగాలతో అట్టిబలవత్తరమైన దేశ నిర్మాణానికే కాంగ్రెసు కృషిచేస్తున్నదని ఆయనన్నారు.

అలహాబాద్ జిల్లాలోని మూడు నియోజక వర్గంలో ప్రజ్ఞాంధమైన ఎన్నికల సభలో ప్రసంగిస్తున్న శ్రీనెహ్రూ స్వాతంత్ర్యానంతరము ఐదంకంలోని విభిన్నదేశాలకు అశ్చర్యం కలిగే విధంగా భారతదేశం అనుసరిస్తున్న జాతీయ అంతర్జాతీయ విధానాలను ప్రజలు ఆమోదించిందీ లేనిదీ వచ్చే ఎన్నికలలో ప్రకటితమౌతుందన్నారు. భారతదేశం ఏకకంఠంతో అంతర్జాతీయ విధానాన్ని పేర్కొంటున్నట్లు బ్యాలట్ పెట్టె ద్వారా ప్రజలు తమఅభిప్రాయాన్ని ఇవ్వాలని నెహ్రూ) అన్నారు.

దేశంలో నేడు పరిష్కరించవలసి యున్న సమస్యలు చాలా ఉన్నవనీ, వీటిని పరిష్కరించుటానికి అపరిమిత కృషిజరగవలసి ఉన్నదని శ్రీనెహ్రూ అన్నారు.

వియోగదేశమూ మన ఆర్థికాభ్యున్నతికి తోడ్పడవనీ, దీనికై మనమే కృషిచేయాలనీ అన్నారు. దేశ వ్యవహారాల్ని పర్యవేక్షించే కాళ్యత కాంగ్రెసును తప్పించి దేశంలోనెవరే పార్టీకూడా స్వీకరించలేకన్నారు. అనేక రాజకీయ పార్టీలుండటము ప్రమాదకరమనీ, దానివలన దేశము బలహీనపడుతుందనీ నెహ్రూ) అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశం చాలా అభివృద్ధిని పొందినదని అయనన్నారు. అయితే యింకా దారిద్ర్యం ఉంది- దేశంనుండి దారిద్ర్యాన్ని తొలగించి వేయడానికి ఉద్దేశించబడిన అనేక అభివృద్ధి పథకాలు ప్రారంభింపబడినవి.

ఇతర పార్టీలలో పలువురు ప్రజా సోషలిస్టు పార్టీలోకూడ మంచివారూ, పెద్దలూ ఉన్నారనీ, కాని ఎన్నికలలో వ్యక్తుల ప్రభావాన్ని లేకనీ అయనన్నారు. తమపార్టీ పథకాన్ని అక్షరరూపంగా నిర్వహించి దేశం ముందున్న సమస్యల్ని పరిష్కరించ గల సంస్థ కాంగ్రెసు మాత్రమే అని అయనన్నారు.

ప్రజలు వెనుకబడిఉంటే దేశం పురోగమించదు.

ప్రధాని నెహ్రూ) అంతకుముందు తన స్వంత నియోజక వర్గంలోని హండియాలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ దేశ రక్షణకై ప్రజలే వెనుకబడిఉంటే దేశం పురోగమించలేదన్నారు.

దేశ అభివృద్ధి సౌభాగ్యాలకైతే 36 కోట్లమంది భారతీయులనూ కాంగ్రెసు తప్పించి మరే పార్టీకూడ నడిపించలేదని అయనన్నారు. భారతదేశం యిప్పుడు పురోగమిస్తున్నది.

భారతీయులు తమ విభేదాలనూ, వివాదాలను విస్మరించి తమలో ఐక్యతను పరిపోషించుకోవడం అవసరమని శ్రీ నెహ్రూ) అన్నారు.

వ్యవసాయం, పరిశ్రమలలో సహకార వ్యవస్థను ప్రవేశపెట్టాలని తన అభిమతమని అలాచేస్తే ఉత్పత్తి పెరుగుతుందని అయనన్నారు.

జాతి నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొన వలసిందిగా అయన ప్రజలను విజ్ఞప్తిచేశారు.

(8వ కాలం చూడుడు)

సమితి సైన్యాన్ని ప్రవేశించ నివ్వం

నూన్ ప్రకటన వాస్తవవిరుద్ధమని

భద్రతామండలిలో కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూయార్క్, ఫిబ్రవరి 20

శ్రీ వి. కె. కృష్ణమీనన్ అలసటలో బలహీనంగా ఉన్నా తన వైద్యునిలోబాటు భద్రతా మండలి సమావేశానికి హాజరై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి నూన్ చేసిన ఆరోపణలకు జవాబుగా భారతదేశ వైఖరిపై నేటి మధ్యాహ్నం ప్రసంగించారు.

అనారోగ్యంతో అనేక రోజులుగా మంచానబడినా తన సహజ శక్తితో ప్రసంగిస్తూ నూన్ ప్రకటనలు వాస్తవమైనవి కావనీ, కొంటె తనంతో కూడినవనీ అన్నారు.

భారతదేశ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉంటూవచ్చింది- నూన్ ప్రసంగం దానిని విషమం చేయడానికి ఉద్దేశించబడింది-

నూన్ తనపై వ్యక్తిగతంగా చేసిన ఆరోపణలకు తాను జవాబివ్వడం శ్రీ మీనన్ స్పష్టపరిచారు- పాకిస్తాన్ మిలటరీ శక్తిని నిర్మించుకొనే నిమిత్తం అమెరికా 19 తీర్మానాన్ని డిసెంబర్ వరకూ అమలు జరపలేదని మీనన్ అన్నారు- కెంటుకీ గార్డ్నర్‌లో యుద్ధ విరమణ జరగాలని ఆ తీర్మానంలో ఉంది-

కాశ్మీర్‌లో సమితి పోలీసు దళాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనను తిరస్కరించినట్లు శ్రీకృష్ణమీనన్ ప్రకటించారు. అట్టి సైన్యాన్ని ప్రవేశపెట్టడం భారతదేశ స్వాతంత్ర్య ప్రతిపత్తికే భంగకరమని ఆయన అన్నారు. పాకిస్తాన్ దురాక్రమణ దానుఅని అయన పునరుద్ఘాటించారు.

భద్రతామండలి అధ్యక్షుడు భారతదేశానికి శక్తి అనుసరించి ఘనస్వాగతమివ్వబడుతుందనీ, అయితే కాశ్మీర్ సమస్యపై దురాక్రమణదారు ఎవరు, సమస్యకు పరిష్కారం స్పష్టంగా ప్రకటించాలనే తన వైఖరిని ఇండియా మార్చుకోదు ఉభయపక్షాలూ అంగీకరించకుండే సమితిసైన్యం అనేప్రస్తావన కూడదనీ కొలంబో ప్రతినిధి సూచనకు అయన కార్యం ప్రకటించారు.

సోవియట్ నవరణకు అమెరికా తిరస్కృతి

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలనీ సమితి సైన్యాన్ని అక్కడ నుండి తొలగించి నూన్ సూచించిన తీర్మానానికి సోవియట్ ప్రతిపాదించిన సవరణను అమెరికా ప్రతినిధి జేమ్స్ కాంక్లిన్ నిరాకరించారు.

ఏయోల
పరిమళద్రవ్యములు
ఆహార పదార్థములు

ఐస్‌క్రీమ్
బిస్కట్లు
కన్ఫెక్షనరి
ఎరేటెడ్ వాటర్
మొదలగునవి.

MODY & CO.
Viola
265, PRINCESS ST. BOMBAY 2.
మోడీ & కంపెనీ
265. ప్రిన్సెస్ వీధి బాంబే 2.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యిచ్చి సహిస్తున్నాం

ఉజ్వలమైన కాంగ్రెసు చరిత్ర విస్తరించరానిదని ముఖ్యమంత్రి వివరణ

సూర్యాపేట, ఫిబ్ 20

భారతదేశం కానిన బంధనాలనుండి విముక్తి కొంతి పరాయి పాలనను కూలద్రోసింది. కానిప్పటికీ దేశ సదోహాలు పరాయి పాలనకై కలలు కంటున్నాయి. అది జరగదనేది స్పష్టం- అన్న విశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యిచ్చి మనం దేశద్రోహులైన కమ్యూనిస్టులు సహిస్తున్నాం. అంటూ ఈరాష్ట్ర ప్రజల ప్రజాసీకం పాల్గొన్న న్యూల్ గ్రౌండ్ బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఉద్ఘాటించారు.

వారు ఈ సందర్భంలో సంఘాన్ని, కాంగ్రెసును ఉజ్జ్వలమైన దర్శిత ఉంది. దాని చరిత్ర ముందు ఇతర రాజకీయ పక్షాల చరిత్ర నూర్యుడి ముందు దీపంలాంటిది- ఈరోజు ప్రతిపక్షాల వైఖరి చూస్తే ఆశయాలకి ఆదరణకు భేదం కనపడుతున్నది. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీవారికి రష్యాదేశం మాతృకగా ఉంది. భారతదేశంలో పుట్టి పెరిగిన వీరి కార్యక్రమం దేశద్రోహకరంగా ఉంటోంది. వీరిది పోరాటం, హింసాయుత చర్యలు దౌర్జన్యస్థితిలో కమ్యూనిస్టులతో కాంగ్రెసుపై కార్యక్రమం మాత్రమే ప్రస్తుత విధానం. వీరి అనేక ప్రజా ఉద్యమాలలో దేశాలకి కెక్కిపోటు పొడిచారు. ఇంధనకు సాధ్యం, గాంధీ, నెహ్రూలాంటి వ్యక్తుల దూషించడం, అన్ని విధాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యిచ్చి ఈ దేశద్రోహులు మనం సహిస్తున్నాం అన్నారు.

ఏ దైనా ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తప్పనిసరి. కాంగ్రెసు పరిపాలన ఏనాడో స్థిరపడి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో వీరికి పట్టిన దురవస్థే మనకు తెలంగాణాలో పట్టకూడదంటే అనివార్యత్వం కాదు. ఈ అదమన కాంగ్రెసు వాదులు సమైక్యంగా వ్యవహరించాలి. మీరంతా గాంధీ, ఆదర్శ సిద్ధాంతాలతో నెహ్రూ) నాయకత్వాన వర్ధిల్లే కాంగ్రెసుకే ఓటు వేయండి. కాలెడ్డు పెట్టెను గుర్తుచూసి ఓటు వేయండి. దేశసౌభాగ్యం పెంపొందాలంటే కాంగ్రెసుకే ఓటు వేయండి అంటూ తెల్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు ప్రముఖులు, తాలూకా కాంగ్రెసు ముఖ్యులు పాల్గొన్నారు. గ్రామాలు నుండి 10 ప్రభలతో సుమారు పదివేలమంది ప్రజలు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంలో రంగారావు దళం వారికి మంత్రిగారు లక్షల హామీలు యిచ్చారు. తాలూకా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొడుకు రాజేశ్వరరావు, సోషలిస్టు ప్రభృతులు ఉపన్యసించారు. రంగారావు దళం వారిచే ఉద్రేకపు దేశభక్తి రక్తధ్వనుల్ యల్. యల్. దానుపరిచారు ప్రజాసేవకుడు అను వీధి నాటకం ప్రదర్శించబడినది.

స్వతంత్ర అభ్యర్థిని బలవరచే కాంగ్రెసువాదులు

కాంగ్రెసునుండి నస్పెండు చేస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

అలంపూరు, ఫిబ్రవరి 20

అలంపూరు కాలూకా కాంగ్రెస అడహాక్ కమిటీ సభ్యులలో కొందరు మాత్రం, కమిటీ సభ్యులయిన మరికొందరు మాత్రం కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీపతి జయమ్మ కెతిరెడ్డి గారినిబలపరచబోగా కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తూ బాహాటముగా ప్రచారం సాగిస్తున్నారు. ఇది కాంగ్రెసు క్రమశిక్షణకు భంగకరం. అందుచే ఈ దిగువ పేర్కొన్న కాంగ్రెసు వాదులను నస్పెండు చేస్తున్నట్లు పి-సి-సి- అధ్యక్షులు ఒక ప్రకటన చేశారు.

1- శ్రీ టి- రాజశేఖరరెడ్డి అలంపూర్ అడహాక్ కమిటీ కాంగ్రెసు అధ్యక్షులు, 2- శ్రీ కె- ఎల్లారెడ్డి తక్కశిల అడహాక్ కమిటీ సభ్యులు, 3- శ్రీ టి- చంద్రశేఖరరెడ్డి అలంపూరు, క్రియాశీల సభ్యులు-

వీరిగూర్చి ప్రస్తుతము అలంపూరు కాలూకాలో వినబడియుచున్న అడహాక్ కమిటీ కాంగ్రెసును బలపరచుటకు నిరాకరించినందున అట్టి కమిటీయూ రద్దుపరచబడింది. కాంగ్రెసు కార్యక్రమ నిర్వాహణార్థ అతి త్వరలో కొత్త అడహాక్ కమిటి ఏర్పాటు చేయబడగలదు.

శ్రీ సీతారామస్వామి రథోత్సవము

దిచ్చల్లి, ఫిబ్ర 20

ఇక్కడ ఫిబ్రవరి 10వ తేదీ ఆదివారము నుండి ఫిబ్రవరి 16వ తేదీ శనివారమువరకు పై ఉత్సవము జరిగెను. ఈ ఉత్సవములో జాతీయాభివృద్ధికొరకు బ్రహ్మకథలు, హరికథలు, అలు పాటలు, సినిమా ప్రదర్శనమున్నట్లు తెలిసినది జరిగెను. పైగా పేదలకు అన్నదానము విరివిగా జరిగింది. 14వ తేదీ గురువారం రాత్రి 8 గంటలకు రథోత్సవం జరిగింది.

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్ల అదృశ్యము

ఈ క్రింద చూపబడిన రైల్వే డాక్యుమెంట్లు వాడిలిండర్ వద్దపోయినట్లు తెలియవచ్చినదనీ వాటిని అట్టివాటిని మోసపూరితముగా ఉపయోగించకూడదని ప్రజలకు హెచ్చరిక.

వాడిలిండర్: పార్సిలు నెం. బుక్ నెంబర్లు 00501 నుండి 006600, ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 06650I; బుక్ నంబర్లు 047401 నుండి 47500 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 047401; బుక్ నెంబర్లు 047501 నుండి 47600, ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 057567; బుక్ నంబర్లు 082301 నుండి 82900 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 082800; బుక్ నంబర్లు 095501 నుండి 095600, ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 09550'; బుక్ నంబర్లు 1118/1 నుండి 11.8/50 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. నంబర్లు 1118/34 మరియు 46; బుక్ నెంబర్లు 35501 నుండి 35600, ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 35505; బుక్ నెంబర్లు 330001 నుండి 340000, ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 339951; బుక్ నంబర్లు 342001 నుండి 342100 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 342075; బుక్ నెంబర్లు 343601 నుండి 343700 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 343643; బుక్ నెంబర్లు 329301 నుండి 329900 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 329855; బుక్ నెంబర్లు 329901 నుండి 330000 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం. 329908; బుక్ నంబర్లు 329801 నుండి 329900, ఫోలియో అన్నా ఫాయిల్స్, 329865; బుక్ నెంబర్లు 32500 నుండి 32600, ఫోలియో అన్నా ఫాయిల్స్ 325453; బుక్ నెంబర్లు 3330.1 నుండి 334000 ఫోలియో అన్నా ఫాయిల్స్ నెం 333633.

కర్నూలు నం: మూలు బ: అష్టమి తా. 6-12 అనూ. పూర్తి. ఉ. వ. 10-44 మొ; 12-25 వరకు.

ముఖ్యాంశం

ఇతరులవద్ద ఏమీలేక నీ దగ్గరే మూటవుంటే అది శుద్ధ తప్పు. గ్రామదానంలోని ముఖ్యాంశము ఏమనగా అందరితో బాటు సుఖదుఃఖాలు పెండూ అనుభవించగలం. అందరిము కలిసినపిదప, అందరము యెక్కువ సౌఖ్యాన్ని పొందే ప్రయత్నం చేస్తాము. పరమేశ్వరుని కృపవలన అంతా తప్పక సుఖపడగలరు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఫిబ్రవరి 21

గురువారము

రెండవ జనరల్ యెన్నికలు- ప్రతిపక్షాలు

(3)

స్వతంత్రులకు వోటు నిచ్చుట నిచ్చుయోజనము మరియు

నిరర్థకమని గుర్తించిన తరువాత ప్రతిపక్షాల విషయము కూడ కొంత ఆలోచించవలసియున్నది. ఈ సందర్భమున యీనాడు యెన్నికల రంగమున ప్రవేశించిన ప్రతిపక్షాలు యేవి? ఆ ప్రతిపక్షాల స్వరూపము యేమి? యను ప్రశ్నకు సమాధానము మనము ఆలోచించుకొనవలసియున్నది. ఈ ప్రతిపక్షాలలో మత ప్రాతిపదికమీద ఆధారపడిన రాజకీయ పక్షాలు కొన్ని కలవు. జనసంఘము, రామరాజ్య పరిషత్తు, హిందూ మహాసభ, ముస్లింలీగువంటి యీ శ్రేణికి చెందిన ప్రతిపక్షాలు.

రాజకీయ రంగమున మత ప్రాతిపదిక మిక్కిలి హానికరమైనది. మన దేశ సంస్కృతికి మత సహనము ముఖ్య ప్రాతిపదిక. బహుభాషలు మాట్లాడువారు, బహు మతములు అవలంబించువారు మన దేశమున కలరు. వీరందరు రాజ్యాంగము యొక్క దృష్టిలో సమానులు. మనది మత రహితమైన లౌకిక రాజ్యాంగము. హిందువులు, సిక్కులు, ముసల్మానులు, జైనులు, బౌద్ధులు, పారసీకులు మొదలైనవారు మన దేశంలో నివసించుచు, భారత మాతను మాతృ దేవతగా పూజించుచు పరస్పర సహనముతో, సోదర భావముతో మెలగుచున్నారు. ఇటువంటి పౌరుల మధ్య మత ప్రాతిపదికలపేరుతో గోడలను నిర్మించి, విద్వేషాలను పురికొల్పి, దేశమునకు అరిష్టము కలుగజేయునని మత విద్వేష పూరిత రాజకీయాలు. మత ప్రాతిపదికగల సంస్థలు రాజకీయ రంగమున అనర్థ దాయకములు. మత విద్వేషమే భారత విభజనకు కారణమైనది. మత విద్వేషమే అసంఖ్యాక ప్రజల హత్యలకు, అపారమైన రక్తప్రవాహాలకు కారణభూతమైనది. మత ప్రాతిపదికను రాజకీయములో ప్రవేశపెట్టుటవలన కలుగు హానిని మనము బాగుగా చూచియున్నాము. అందుచేత మత ప్రాతిపదికగల సంస్థల ప్రతినిధులకు వోటు నిచ్చుట దేశానికి మిక్కిలి హానికరము. వోటర్లు యీ సంగతినిగుర్తించి, యీ సంస్థల యొక్క అభ్యర్థులకొరకు మన వోటును దుర్వినియోగము చేయకుండ జాగ్రత్త వహించవలసియున్నది.

రాజకీయ రంగమున యీనాడు నెప్పదగిన ప్రతిపక్షాలలో ముఖ్యమైన మూడు. ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ మరియు కమ్యూనిస్టు పార్టీలు. ఈ పక్షాలు యీనాడు నిలిపిన అభ్యర్థుల సంఖ్యను పరిశీలించినప్పుడు, మొత్తము దేశములోని స్థానాలలో ఆరవవంతు స్థానాలకు గూడ వీరు తమ అభ్యర్థులను నిర్ణయించుకొనలేక పోయినారని స్పష్టమగుచున్నది. ఇందువలన యీ పక్షాలయొక్క దౌర్బల్యము చక్కగా వెల్లడి అగుచున్నది. దేశములోని అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలుపలేని పక్షాలు ప్రజలకు యే విధమైన మేలు చేయగలవో దురూహ్యము. ఈ పరిస్థితులచే యీ ప్రతిపక్షాలలో దేనికిని అఖిల భారతత్వము లేదని ఋజువగుచున్నది.

కొన్ని రాష్ట్రాలలో కొన్ని రాజకీయ పక్షాలు మత ప్రాతిపదికగల సంస్థలతో యెన్నికల పొత్తును కుదుర్చుకొనుట అత్యంత శోచనీయము. రాజకీయముగా, ఆర్థికముగా తమ మధ్య యెటువంటి సామ్యము మరియు పోలిక లేకపోయినప్పటికిని, కేవలము యెన్నికలలో గెలుచు ఆబిలాటము కొరకు అవకాశవాదులగుటకు గూడ వెనుదీయకపోవుట, ముస్లిం లీగువంటి మత ప్రాతిపదికగల పక్షాలతో అపవిత్రమైన యెన్నికల పొత్తును కుదుర్చుకొనిన రాజకీయపక్షము దేశమునకు, ప్రజలకుగాని యెటువంటి మేలును కలిగించజాలదు. ప్రజా సోషలిస్టు మరియు సోషలిస్టు పక్షాలకు ప్రజలకు ప్రాతినిధ్యము వహించు శక్తి లేదు; సోషలిజమ్ స్థాపించు దక్షతలేదు.

గత సాధారణ యెన్నికలకు ముందు, సోషలిస్టుపార్టీ మరియు ప్రజా సోషలిస్టు పార్టీలు రెండునుకలిసి ఒక పక్షముగానే యుండెను. గత సాధారణ యెన్నికల తరువాత యీ పక్షములో అంతరంగిక విభేదాలు అతిశయించి ఇది రెండుతునకలైనది. ఆ రెండు తునకలలో నొకటి ప్రజా సోషలిస్టుపార్టీ; రెండవది సోషలిస్టుపార్టీ. తన అంతరంగిక విభేదాలను చక్కబరచుకొనలేక తన యిల్లును సర్దుబాటు చేసికొనలేక, రచ్చకెక్కి, రెండుపాయలుగా విడిపోయిన యీ రాజకీయ పక్షాలవలన దేశానికి, ప్రజలకు యెటువంటి ఉపయోగము కలుగజాలదు. ఇంట గెలువలేనివారు రచ్చ గెలువగలరా? ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేయగలదా? తన అంతరంగిక పరిస్థితులను చక్కజేసికొను దక్షతలేక అనముద్ధతను ప్రదర్శించిన యీ రాజకీయపక్షాలకు వోటు చేయుట వలన వోటర్లు తమ వోటును వ్యర్థము చేసినవారు కాగలరు.

శ్రీ కృష్ణమీనన్

హిందూ మహాసభ అధ్యక్షుని ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షులు ఎన్. సి. ఛటర్జీ భద్రకాళుండలిలో కృష్ణమీనన్ ఇండియా కేసును సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని నిన్న ఇక్కడ పేర్కొన్నారు. ఇండియా పాకిస్థాన్ల మధ్య విద్వేషానికి మరింత ఆజ్యాన్ని సామ్రాజ్యవాదులు పోస్తుండగా ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో కృష్ణమీనన్ కాశ్మీర్ సమస్యపై కేసు సమర్థతతో భారత దేశపు కేసును వాదిస్తున్నారు. మీనన్ ప్రస్తుత అనారోగ్యమండి త్వరలో కోలుకొని అంతర్జాతీయ రంగంలో భారత దేశం తన్నాని ప్రశంసనీయంగా వ్యవహరించాలని నేనుకోరుకున్నాను అని ప్రకటించారు.

త్రాగుబోతు కామ్రేడుల దౌర్జన్యం

రావిగారిచే తుమూపణ

భోనగిరి, ఫిబ్ర 20

16-2-57న పోదంపల్లి గ్రామానికి కమ్యూనిస్టులు కొల్లెల్లి, పిలాయిపల్లి గ్రామాలనుండి 200, 300 మందికి కాగా కల్లుత్రాగించి సభకు తీసుకొని వచ్చారు- వారుకల్లు అలవాటు ప్రజలెవ్వరూ రాలేదు- సమావేశమునకువచ్చిన కాంగ్రెసు కార్యకర్తలు కొందరు "రావి" గారిని ప్రశ్నలు అడుగుతుండగా, త్రాగుబోతూ కమ్యూనిస్టులు దౌర్జన్య దృశ్యలకు తగి, "జాగా మూత్రయ్యా అని కాంగ్రెసు కార్యకర్తను కొట్టారు. యీ వార్త తెలుసుకొన్న గ్రామస్థులు అందరు ఏకమై "కమ్యూనిస్టులను తమ గ్రామమునుండి వెళ్ళిపొండని బలవంతం చేయగా" రేపు కామ్రేడులు చేసిన దౌర్జన్యం తట్టు అని బహిరంగంగా "రావి" గారు క్షమాపణచెప్పుకున్నారని భోనగిరినియోజకవర్గపు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయమునుండి తెలుస్తున్నది.

భయపెట్టి 'ఓట్లను' సాధించలేరు

బొందుగుల బహిరంగసభలో బండారు జగన్నాథరావుగారి వివరణ

భోనగిరి, ఫిబ్ర 20

15-2-57న కమ్యూనిస్టులకు కంచుకోటయైన బొందుగుల గ్రామములో శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మగారి అధ్యక్షతన బ్రహ్మాండమైనబహిరంగ సభ జరుపబడినది- శ్రీ బండారుజగన్నాథరావుగారు ఈ సమావేశములో ఉపన్యసిస్తూ "కల్లబొల్లి మాటలతో అమాయక ప్రజలను మెప్పించి ఓట్లు సంపాదించేరోజులుపోయినవి. కమ్యూనిస్టులకు ఓట్లివ్వకుండ కొన్ని గ్రామములో ప్రజలు అంటే "మనకటివలెనే మీపైన కంసాలాండ జరుపుకొనువారు చెబుతున్నట్లున్నారు- అటువంటి హింసాకాండ జరుగకుండా యీ దెబ్బలో కమ్యూనిస్టులు నాటుసారాలు లేకుండా పోతారు. పార్టీ నైజాలను, గత చరిత్రను తెలుసుకొని తగు ఓటుకు సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు- తరువాత శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు, కాంగ్రెసు కృషిని వివరించారు- కాంగ్రెసు మహిళను ప్రోత్సహిస్తున్నదని హరిజనులకు, వెనుకబడిన జాతులకు ఉచిత విద్యాదానం చేస్తున్నదని, ప్రజలలో అనారోగ్యం, దారిద్ర్యం, నిరుద్యోగం పోవాలని, గ్రామగ్రామాన బాలశాలను నెలకొల్పినది కాంగ్రెసే అని ప్రజలు శ్రీ పున్నారెడ్డి గారికి ఓట్లిచ్చి గెలిపించాలని కోరారు- తర్వాత శ్రీ పున్నారెడ్డిగారు ఉపన్యసించారు- కాంగ్రెసుయొక్క చరిత్రను, భారతదేశ వైదేశిక విధానాన్ని వివరించారు- సభకు 1500 మంది ప్రజలు వచ్చారు.

శ్రీ ఇ. మధుసూదన్ రావు

మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గం

దేశ స్వాతంత్ర్యోద్యమం, జాతీయత ద్వారా ప్రభావితులై కరుడుకట్టిన కాలానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాలు పంచుకొన్నవారిలో శ్రీ మధుసూదన రావుగారొకరు.

1918లో జననం. పాన్నగొండలో విద్యాభ్యాసం. విద్యార్థి జీవితంలో సాటి పౌరుని మన్నన పొందినవారు. విద్యార్థి నాయకుడు. తన తోటి యువకుల్లో స్వాతంత్ర్య పిపాసను పెంచేందుకు నిరంతర సంఘం స్థాపించారు. వీరు చిత్రకారులు కూడా. ఆంధ్ర, మహాసభలు, అర్యసమాజములు, కాంగ్రెసు సమావేశాలు జరిగిన అనేక సమయాల్లో సభాప్రాంగణ నిర్మాణంలో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి, పెద్దల ప్రశంసలు, సత్కారాలు పొందారు.

శ్రీయుతులు కాళోజీ నారాయణరావు, గార్లపాటి రాఘవరెడ్డిగార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన గజాన్తోత్సవాలు పరగల్లులో చాలా శ్రమాన్వితం వహించారాయి జాతీయతను నిద్రపోనీక చేసే ఆ ఉత్సవాల్లో యువ కులైన మధుసూదనరావుగారి దే అగ్ర స్థానం- ఆ ఉత్సవ విజయానికు మధుసూదన్ రావుగారి కార్యదక్షత చాలావరకు దోహద మిచ్చింది.

వర్గాల కర విరాళాలతో సమాజ సంక్షేమానకు సహాయపడ్డారు. వీరి సతీమణి శ్రీయుతి అనసూయాదేవిగారిలో నున్న ఆత్మకు సంస్కారం, సహనశక్తి, మాత్రమే ఆకటుకొన్ని తీర్చిదిద్దింది.

... ...

1938 రాజకీయ జీవిత ప్రారంభమైంది.

1938 లో పరంగల్లు కాంగ్రెసు అధ్యక్షులు తొలిసత్యాగ్రహి.

జైలునుండి విడుదలైరాగానే దేశపుక్త వ్యక్తి చెప్పారు- పంచేయాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. జాతీయ పోరాటం నిర్విఘ్నంగా సాగేందుకు యువకులను సంఘటిత పరిచారు. అప్పటినుండి రాజకీయాలలో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకొని, నాయకత్వం వహించి, అధ్యక్షులను, యువకులను ముందుకు నడిపించారు.

1942 లో వ్యక్తి సత్యాగ్రహంలో జాల్గొని బందీలయ్యారు. జైలుజీవితమంతా అత్యంత దుర్భరంగా గడిచింది-

1944లో పరంగల్లు అర్యసమాజ శాఖ ద్వారా అఖిల భారత అర్యవీరదళ్ శిక్షణకై ఢిల్లీ వెళ్ళారు. అక్కడ శిక్షణలో ప్రథమంగా నిలబడగారు పతకాన్ని పొందారు. శిక్షణలో సంపూర్ణార్హులై తిరిగి రాగానే అర్యవీరదళ్ నాయకుడిగా ఎన్నికయ్యారు.

కొట్టా విజయంతో శిక్షకులయ్యారు.

మధుసూదన్ రావుగారు హిందీలో దిట్ట. వీరి అధికారపాలన, రజాకార్ల కిరాతకత్వంలో తిరస్కరించిన సాహసాలు, యువకులను కదిలించివేశాయి. పరకాల్ రంగంగానే యక్కడ ఎవరూ పోరాడ సంకటి రాజకీయ చైతన్యం, విప్లవం వచ్చింది.

ఈనాడు పరంగల్లులో కనిపించే కార్యకర్తలంతా వీరి దక్షిణ శిక్షణ పొందినవారే. ఇప్పటికీ అంతా "సార్" అంటూనే వీరిని పిలుస్తారు. స్వయంగా మధుసూదన రావుగారు నిర్మాణ కార్యకర్తలు.

1938 లో సుభాషు చంద్రబోస్ అధ్యక్షతన హరిపూర్ లో జరిగిన అఖిలభారత కాంగ్రెసు మహాసభలకు వీరు హైదరాబాదునుండి కార్యకర్తగా పంపింపబడ్డారు.

1942 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధ్యక్షతన వార్ధాలో జరిగిన అఖిల భారత మహాసభలకు తిరిగి వీరినే కార్యకర్తగా పంపించారు.

1942 లో ధర్మపురంలో జరిగిన నవమాంధ్ర మహాసభలకు తమజాతీయ కార్యకర్తలను పంపి, సభాధ్యక్షులనికి తోడ్పడడమేగాక ప్రముఖ పాత్ర వహించారు.

1946 లో నుల్కుర్తాలో జరిగిన ఆర్యన్ సమావేశములో మత కలహాలు చెలరేగినప్పుడు తామే స్వయంగా కార్యకర్తల మనిషించుకొన్నారు. పెంచుకించిన మహాన్నుడీయుల కొనసాగిస్తూనే, 20 మైళ్ళు కొండలపై నుండి నడచి, అదేరాత్రి పోలీసుస్టేషన్ చేరుకొన్నారు.

1946లో గాంధీ మహాత్ముడు చరిత్రాత్మకమైన పరంగల్లు పర్యటించిన ప్పుడు లక్షమంది ప్రజలు సభకు వచ్చేట్టుచేసి, ఇతరేతర శక్తులు శాంతి భంగం కలిగించకుండా తమ కట్టుదిట్టంతో సభా విజయానికి సహాయపడ్డారు.

1946లో జరిగిన పంచాయతీ ఆర్యసమ్మేళనం పరంగల్లులో వీరు శ్రద్ధగా పనిచేసి మూడు రోజులుండి కార్యకర్తల సహాయంతో సభను విజయవంతమొనర్చారు.

జాతీయోద్యమం పరంగల్లులో పరాకాష్ఠ నందుకొన్న కారణంగా, ప్రతి ఉద్యమానికి మధుసూదన్ రావుగారే జీవిత పర్యంతం ఘోషంగా పరిణమించింది.

మధుసూదన్ రావుగారిని లాంగ్ పీడుడానికి ప్రభుత్వమెన్నో విధాల ప్రయత్నించింది. కాని, వారు ప్రభుత్వానికి, రజాకార్లకు నుండెగా బెల్లైపోయారు. నిరంకుశ నిజాం ప్రభుత్వం మధుసూదన్ రావుగారి మీద తొమ్మిది తప్పుడు కేసులనుమోపింది.

14 సంవత్సరముల కఠిన శిక్ష పడింది.

18 నెలలు హింసా పూరితమైన జైలుజీవితం గడిపి, పోలీసు పర్యవేక్షణంతరం విడుదలయ్యారు-

1948లో వీరు పోలీసు పర్యవేక్షణకరం విధించిన లీజ్ కమిటీ సభ్యులుగా పనిచేశారు. రజాకార్ల పేడలో నిర్మానాలకు గురైన 1700 మంది అమాయక మహిళలకు వీరి దక్షిణ పాలించి తమ తమ సహనతను ప్రదర్శించారు.

1948 నుండి పరంగల్లు పట్టణ కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ప్రతిసారి వీరు ఎన్నికకావడం ప్రజాభీష్టాన్ని తెలుపుతుంది-

1949 నుండి 55 వరకు యూత్ ఆసోసియేషన్ అధ్యక్షులు. యువకుల సంఘటితపర్చి, కాంగ్రెసుకు బలాన్ని కూర్చడమేగాక నిర్మాణాత్మక కృషి ఆదర్శద్వారా చూపించారు.

తెలంగాణ ప్రదేశాభివృద్ధి సంఘంలోకూడా వీరు భాగస్వాములు. తెలంగాణా కాంగ్రెసుకి మొదటి వార్షికోత్సవ 'కాకతీయ' స్థాపకుల్లో వీరొకరు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానంతరం తెలంగాణా రచయితల సంఘం పరంగల్లు శాఖద్వారా ప్రముఖులందరిని విశేష సంచికకు వీరు అందగా నలభై 1000 రూపాయలు విరాళంగా ఇప్పించారు.

రెండు ప్రాథమిక పాఠశాలలు- ఒకటి నరేంద్రనగర్లో, మరొకటి గేటు క్రింద చిన్నపిల్లల విద్యాభ్యాసి కోసం స్థాపించి తమ పర్యవేక్షణలో నిర్వహించుతూనే నడుపుతున్నారు. ఎన్నికలు, యానాది, బాలసంఘాలు జాతులవారికొరకు నరేంద్రనగర్ లో జరిగే పరిశ్రమల శాఖలను నడుపుతున్నారు. ఈ కార్తగూడెంలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టినందు శ్రీ మధుసూదన్ రావు దంపతులు 200.00 (ఇరవైవేల) ఆస్తి సంపాదించి రాకుచందర్ హిందీపాఠశాల పక్కన ఆర్యవిద్యారంగంలో తమ విశిష్ట ధర్మాన్ని నిర్వర్తించారు. కార్తగూడెంలో మాధ్యమిక పాఠశాలకు 10,000(పదివేలు) సంపాదించి పెట్టారు. ఈ రెండు పాఠశాలలు కూడా వీరి కృషివల్లనే వృద్ధిలోకి వచ్చాయి.

1950 నుండి 51 వరకు స్థానిక ఆలంబాహి బట్టలమిల్లు కార్మికుల సంఘాధ్యక్షులు. కార్మిక సమస్యలను పరిష్కరించి సంఘ బలిష్ఠతకు గట్టి పునాదులు వేశారు. కార్మిక నాయకులుగా రాణించారు.

1950 జిల్లా ఆకస్మిక వ్యవసాయ సంఘం స్థాపించి అధ్యక్ష పదవి సమర్థతతో నిర్వహిస్తున్నారు. ఆకస్మిక సమావేశములు జరిపించారు. పర్యటనలు, ముఖ్యమైన ప్రాంతాల్లో అభివృద్ధి గృహావసతి కలిపించి, పేద్య భూములిప్పించారు. అనాథరక్షణ, ఆటవికులు మైన అదిమజాతులకు దీంతో నూతన జీవితమేర్పడింది.

1950న ఆర్యసమాజ సభ అధ్యక్షులు. వీరి కృషివల్ల పట్టణంలోని పలుశాఖల్లో (33) రాత్రి పాఠశాలలు పరోపకారులు కొరకు, హిందీ పాఠశాలలు రాష్ట్ర భాషా ప్రచారి కొరకు నడిపించబడ్డాయి.

1950 నుండి హైదరాబాదు హిందీ ప్రచారసభ పరంగల్లు శాఖకు కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

1950లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటికి దెలిగేటుగా ఎన్నికయ్యారు.

1951 నుండి 56 వరకు పరంగల్లు జిల్లారైల్వే బోర్డు మెంబరు. స్టేషన్ను పెంచడానికి, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పాటుబడ్డారు.

1952 నుండి 56 వరకు పరంగల్లు ఆలంబాహి బట్టలమిల్లు కన్సోలిడేటెడ్ బోర్డు మెంబరు. కార్మికుల, మేనేజిమెంటువారి సమస్యను స్పర్శలు తొలగించి బోనస్, డియర్ నెస్ ఎలవెన్సు, పెన్షన్ ఇవ్వడంలో తమ మార్పులు కలిగించి కార్మిక వ్యవయాల్లో మంచి స్థానం సంపాదించుకొన్నారు.

1953 లో జిల్లా హరిజన సంఘం స్థాపించారు.

1953లో ఆర్యసమాజ్-పరంగల్ అధ్యక్షులు.

1953 లో జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులను స్థాపించారు. తమ అధ్యక్షతలో జిల్లా మహాసభలను జరిపించి "కాకతీయ టీచర్" కమిటీకి బహుత్తర నివేదికను సమర్పించారు.

1951నుండి 55 వరకు జిల్లావిద్యాశాఖ కమిటి సభ్యులుగా పనిచేసి విద్యారంగంలో తమ విశిష్ట ధర్మాన్ని నిర్వర్తించారు. కేంద్రంగా ప్రవర్తించి కేంద్ర పంచవర్షప్రణాళికలో ఉద్యోగాలు లభించే ఇంజనీరింగ్ శాఖలు కల్పించారు.

1954 లో జరిగిన పట్టణ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసుతరఫున ఎన్నికయ్యారు. ఇప్పటికీ యీ పదవిలో ఉంటూ ప్రశంసాపాత్రంగా పనిచేస్తున్నారు. పెద్దపట్టణమైన పరంగల్లుకు ఒక పాలకుడుండాలనీ, పరంగల్లు కార్పొరేషన్ ప్రయోజనకర కార్యక్రమాలకు బలమైన పునాదులు వేయాలనీ పురజనులకు పరిపాలనా పరంగా ప్రజాభీష్టంతో పోరాడి సాధనసూత్రాలు కల్పించిన వారిలో మధుసూదన రావుగారు ముఖ్యులు.

అధ్యక్షపదవి నిర్వహిస్తున్న కొన్ని సంఘాలు.

1. వాటర్ వర్క్స్ యూనియన్,
2. టాంగా యూనియన్,
3. రెవిన్యూ ఎసోసియేషన్,
4. ముస్లిం కల్చర్ కమిటీ,
5. ఆర్య ప్రాథమిక పాఠశాల.

గౌరవాధ్యక్షులు:

1. రజాకారుసంఘం,
2. జిల్లా హరిజన సంఘం

సభ్యులు కార్లు:

1- జింబర్ మర్చంట్ అసోసియేషన్,
2- సెంట్రల్ లేబర్ యూనియన్,
3. జిల్లా పేపర్స్ యూనియన్- సభ్యులుగా ఉన్న కొన్ని ముఖ్య సంస్థలు:
1. కలెక్టర్ మెమోరియల్ బోర్డు మెంబరు కమిటీ,
2- కాలిగోస్మత పాఠశాల కమిటీ,
3- ఆంధ్ర సారస్వత పరిషత్తు- (యాక్టివ్ మెంబరు),
4- రెవిన్యూ మెంబరు బోర్డు- పరంగల్లు,
5. ఐ-ఎన్-టి-యూసి పరంగల్లు శాఖ.

ఇంకేగాక విద్యార్థి సంఘాలలో ఇతరవైజ్ఞానికసంస్థలలో వీరికనుంధాలున్నాయి. ఇప్పటికి వీరు పదవీ అభిలాషులుగాదనుకూడా లేదు. వీరి సంఘాలు, పని యాలు సర్వజనీయం. వివిధ సంఘాల, పత్రాలకు వారికి అందుతూనే ఉంటాయి- అందుకే వీరు ఎదో ఒక కోవకు చెందిన వ్యక్తులు కారు- బహుముఖంగా ప్రజా సేవ చేస్తున్న నాయకులు మధుసూదనరావుగారు-

నగరంలోగల రక్షాల అన్నింటి రిజిస్ట్రేషన్

ప్రస్తుతానికి అనుమతించ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్ర 20

ఏడాదికి 500 చొప్పున నగరంలోగల ప్రైవేట్ రిక్షాల తగ్గించాలన్న పూర్వనిర్ణయాన్ని మునిసిపల్ కార్పొరేషన్ సడలించి ప్రస్తుతానికి నగరంలోగల అన్ని రిక్షాలు రిజిస్టరు చేసుకొనడానికి నిర్ణయించి ఇందుకుగాను ఒక నెల గడువు యిచ్చినది.

లైసెన్సులు లేని రిక్షాలు పట్టుకొనకుండా ట్రాఫిక్ నిబంధనల కట్టుదిట్టంగా అమలు జరపడం ద్వారానూ తనిఖీ పోలీసులు ఎక్కువజరగకుండా పర్యవర్తిస్తున్నారని పైవేట్ రిక్షా తొలిబారులు ఏకరోజు సమ్మె జరిపిన విషయం గోలకొండ పత్రికా పాఠకులు ఎరుగుదురు- ఈ తడవ నగరంలో గల అన్ని రిక్షాలు రిజిస్ట్రేషన్ కాకుండా కార్పొరేషన్ అనుమతిస్తూనే మరుసటిరోజు పోలీసులు సంఖ్యను పరిమితం చేయడానికి శాస్త్రీయ విధానాన్ని అనుసరించి వ్యవహరించుటకు గల తనహక్కును పునరుద్ఘాటించినది-

భారత ప్రభుత్వం అయిదు సంవత్సరాల కాలంలో రిక్షాలు తగ్గించాలని శాస్త్రీయ పద్ధతి అవలంబించింది- ప్రస్తుతం రోడ్లపై ఉపయోగింపబడుతున్న రిక్షాలు 8450 మాత్రమే 1956- 57లో రిజిస్టరయిన రిక్షాల సంఖ్య 8453.

రిక్షాలాగుడు కాలక్షేపానికి జీవనాధారంగా ఉన్నదని వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగం చూపనిది వీరిని దద్దరిల్లేయడం లేక నిషేధించడం కుదరదని స్టాండింగ్ కమిటి చైర్మెన్ అభిప్రాయపడినారు. ఈ దస్సులో పాల్గొన్న మజీదుల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ఖుర్షీద్ అహమ్మద్ జామీ నగరంలో 15 వేల రిక్షాలున్నాయని వీరిలో 80శాతం ప్రజలు బ్రతుకుతున్నారని వీరికి ప్రత్యామ్నాయ జీవనాధారం చూపనిది ఈ విధానాన్ని తొలగించడం కార్యరూపం కాదన్నారు.

1957 ఏప్రిల్ మొదటి తేదీనుండి అమలులోనికి రానున్న కొత్త కరణముల పన్నుపట్టాన్ని అమలు పరిచి పోలీసులకు ద్వారా పైవేట్ రిక్షాలు పైకప్పు రిజిస్టరు చేయబడ గలంతవరకు ఈనాటి కార్పొరేషన్ ఆధీనంలో ఉండెను.

ఆంధ్రలో పేరు సెనగపంట

విస్తీర్ణం కొంత తగ్గినా

ఫలసాయంలో హెచ్చింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ఈ సంవత్సరం ఆంధ్రలో పేరుసెనగ పంట క్రింద ఉన్న భూమి 1.2 శాతము తగ్గినది. ఫలసాయం 3.3 శాతము పెరిగినది.

1956-57 సంవత్సరపు రెండవ పంటల నివేదికను అనుసరించి పేరుసెనగపంట క్రింద 1956 అక్టోబర్ 25 వ తేదీనాటికి 1578300 ఎకరాల భూమి కలదు. గత సంవత్సరం ఈ కాలంలో పేరుసెనగపంట క్రింద 1597000 ఎకరాల భూమి ఉండెను.

ఈ రోజు మాత్రమే.

సెల్వ్ కోటి పిక్చర్స్ వారి

“ స్వయం ప్రభ ”

[తెలుగు]

తా॥ శ్రీరంజని- రాజసులోచన- కుదలకుమారి- అమరనాథ్-

మినర్వా సికింద్రాబాద్.

[Cima] నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ రిలీజ్.

12 వ సంయుక్త వారము

అన్నపూర్ణా వారి

“ తోడి కోడళ్లు ” తెలుగు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, సూర్యకాంతం, రేలంగి, నేడు మాత్రమే.

దీపక్ మహాల్ ప్యారమౌంటు

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Cima) నవయుగ రిలీజ్.

11 వ వారము

దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి

“ ఏక్- ఝులక్ ”

తారాగణం: ప్రదీప్ కుమార్, వైజయంతిమాల.

ప్రభాత్ హైద్రాబాద్.

(Cima) గిరి ఫిలిమ్స్ కార్పొరేషను రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

“ మంగయార్ తిలకం

(తమిళము)

(తెలుగులో చెప్పబడును

మా వదిన

తా॥ మనోహర, టి.ఎస్. రాజమ్, తంగవేలు, పారంగపాణి, శివాజి గణేశన్.

చిత్రా టాకీస్ సికింద్రాబాద్.

పూర్ణా విడుదల.

రేపటి నుండి గొప్ప విడుదల.

చరిత్రలో చెప్పుకోదగిన మహత్తర గాథ తెరపైకి తేబడుచున్నది.

మహంగీరు దర్బారులో ఇద్దరు గాయకుల పోటీని చిత్రించు గాథ.

సుశీల్ పిక్చర్స్ సమర్పించు

‘ మేరా పతా ’



తా॥ బినారాయ్, భారత్ భూషణ్, రీణ, కె. ఎన్. సింగ్, కన్హా, గోప్, దుర్గాఖోటె.

జమ్‌జుమ్ మహాల్ హైద్రాబాదు.

శుక్ర, శని, ఆది వారములు 4 ఆటలు: 12-30, 3-30 6-30, 9-30

తాజ్ మహాల్ మల్లేపల్లి.

ప్రత్యేకరుచులు: మ. 2-4 0, 1-8-0, 1-3-0, 0-15 0.

మినర్వా సికింద్రాబాదు. శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు; 3-30, 6 30, 9-30 గం॥

Trupix ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతము, మనోహర నృత్యములు. వినోదములు నిండిన మహత్తర గాథ.

ఎన్. సి. ఫిలిమ్స్

‘ చంగిజ్ ఖాన్ ’

(హిందీ)

తా॥ బినారాయ్, ప్రేమ్‌నాథ్, జానివాకర్, తివారి, మెహముత్తాజ్, హెలెన్ తదితరులు.

ప్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల-

వాడపల్లి వ్యాపారులు

గుబ్బాబుచ్చయ్యగారి కంకటేశం కయామత్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కల్లాకు లేట్లు)

హైద్రాబాద్, 20 2-1957

కొద్దు బియ్యం	55-0-0	56 0-0
సంబల్లు కొత్త		58 0-0
సాంబర్లు కొత్త	61-0-0	63-0 0
సాంబల్లు పాత	73 0-0	77 0-0
ఊరగాయ	40 0 0	43 8-0
కరంగల్ సాంబార్	75-0-0	81 0-0
వరంగల్ సాంబార్ కొత్త		64 0-0
కందులు పెద్దవి	43 4-0	44 0-0
కందులు చిన్నవి	38-15-0	40-5-0
పెసలు	59 0-0	61-0-0
పెసగట్ట		44 12-0
శెట్లం	33-0-0	38-0-0
పెట్లబొన్నలు	42 8-0	51-0-0
పచ్చబొన్నలు	42-12-0	43 0-0
మిరపకాయలు	120-0-0	1'0-0-0
పసుపు	53-0-0	68-0-0
పెసర్లు		47-4-0
పల్లీగడ్డ కొత్త	30-0-0	28 0-0
పిందెతంబు కొత్త	29 0-0	36-0-0
తెల్లమద్దెలు	105-0-0	120-0-0
ఇలాతిపలుకుచిప్ప (నం॥ 1-2)		50-0-0
లోధ్రనశక్కరి (నం॥ 3)		91-0-0
పెద్దకంకిపప్పు		57-0-0
చిన్నకంకిపప్పు	53-0-0	54-0-0
కందిపప్పు		55 0-0
పనరపప్పు	62-0-0	66-0-0
మినుపపప్పు	82-0-0	84-0-0
అంకపిండి	49-0-0	50-0-0
పద్దణ	42-0-0	44-0-0
పులుపలు		22-14 0
ఆముదాలు		66-0-0

12 రోజుల సరుకు

అల్లం	3 0-0	3 8-0
కొత్తిమీర	5 0 0	6 12-0
ఆలుగడ్డ	3-8-0	3-12 0

పండిబంగారుదరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిక్కింబర్ బజార్

టెలిఫోన్ నం. 4890

హైద్రాబాదు, ఫిబ్ర 20

బంగారం	109-0-0
ఆభరణాలు	109-8-0
నవరసు	69 8-0
వెండి 100 తు-	168 0-0
చిల్లర తు- 1 కి-	1-14-6

రేడియో

హైద్రాబాద్

111.0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, ఫిబ్రవరి 22

ఉ॥ 6-50 సుప్రభాత్(భ), 7-0 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ ఎం- అం బు జ వల్లి, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8 30 ఎన్ బి- దేశభాండే, 8-45 అబ్దుల్ ఘని: గీత్, భజన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12 30 భక్తి గానం (ఎ-బి), 12-50 తు-వా, 1-00 మధ్యాహ్న సమయ నిర్వహణ: ఎన్- కామేశ్వరి, ఈజారపు పాట (భ), ప్రఖ్యాత వనితలు: ఆనీబిసెంట్ ప్రవచనము, ఎం. రుక్మిణీగోపాల్, సంఘసంస్కర్తలు: రాజా రామ్‌మోహన్ రాయ్: ప్రసంగము ఎన్. ఇందిరాదేవి, పిల్లల తెలివితేటలకు దోహదమిచ్చే కటుంబ వాతావరణము ప్రసంగం, సుగం సంగీత్ (ఎ-బి), ఇష్టాగోష్ఠి 1 45 నాదస్వరం(భ), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి-

3-45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 ఎఫ్-సి- పాట్వర్: 5 40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 మ్యూస్కోలీ, 6 30 గ్రామసీమ పశుపోషణ వివరయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు, గీతావళి: టి-వి- శాస్త్రి: వార్తలు, అభిప్రాయములు, బజారు ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ ఐస్‌పైభాగాన్నుంచి హైద్రాబాద్ నగర దృశ్యం ప్రసంగము, గీతావళి: టి-వి-శాస్త్రి, 7-30 ద్వారం వెంకట స్వామి నాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, ఎన్-వి-యస్- నారాయణ: మృదంగం (మద్రాస్ నుండి రిలే), 9 10 ఆ-వా, 9 15 ఉ-వా, 9-30 సుగమ్ సంగీత్ (ఎ-బి) (విజయవాడ నుండి రిలే), 9-50 ఎన్ బి- దేశభాండే, 10-30 వర్తమాన సమాప్తి-

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6- 30 సుప్రభాతం 6 35 వర్తమాన వివరాలు 6-40 భక్తిరంజని (భ), 7- 00 తె- వా, 7- 15 గాంధీ దర్శనము భజనావళి, 7 30 మేధూరి సత్యజ్ఞాన ప్రసూనాంబ: వీణ 8-00 ఆం- వా; 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1 00 గీతమంజరి (భ), 1-30 వాద్య సంగీతము (భ). 1-40 హిందీలో వార్తలు, 1-10 తె. వా; 2-00 క్లారినెట్. నిలయవిద్యార్థులు, 2-10 ఉన్నతపాఠశాల విద్యార్థులకు 2 40 క్లారినెట్: నిలయవిద్యార్థులు 2 50 ప్రౌఢమిక పాఠశాలవిద్యార్థులకు, 3 20 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కథ: హేమసుందరి, 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము, 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము, విశేష లేఖిణి, ఓలియా ఓలియ పాట, కస్తూర్బా గాంధీ సంఘసేవ ప్రసంగము, ఈ పాట వినండి, నా చిన్న తనములో నేనెరిగిన సంఘము, ప్రసంగము ద్రోణంరాజు లక్ష్మీకాయత్న ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగులాట్నం, 7 30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్ ఎన్- వి- ఎస్- నారాయణ: మృదంగం (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆం. వా; 9-15 అక్క-చెల్లెలు నాటిక, రచన: పోతుంది రామం, 9-30 సుగమ్ సంగీత్ (ఎ-బి) 9 50 వాద్యసంగీతం: క్లారినెట్ అమర్ సింగ్ జస్పాల్, పి. సత్యం, 10-00 జె. శామేశ్వరరావు, 10-30 ప్రసార సమాప్తి.

ఇత్తడి సామగ్రి దొంగతనాలు

హైద్రాబాదు, ఫిబ్ర 20

వైరాబాద్‌లో గల హనుమద్దేవాలయం నుండి ఇత్తడి సామగ్రిని దొంగిలించినందుకు గాను జిల్లా మెజిస్ట్రేటు నుండు షేక్ సలీమ్ మహమ్మద్ భాషా అను వారలపై పోలీసు వారు ఛార్జిషీటు దాఖలు చేశారు.

మంగళహాట్‌లో ఒకఇంటఇత్తడి సామగ్రిని దొంగతనం చేసినందుకు కన్నయ్యలాల్ అను అతనిపై ఇదే విధంగా పోలీసులు ఛార్జిషీటు దాఖలు చేశారు.

చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెసు ప్రచారము

చెన్నూరు, ఫిబ్రవరి 20

ఈనెల 2వ తేదీన జైపూరు కల్లు, 3వ తేదీన చిన్నవంగర 4వ తేదీన కాటారుపురం 5వ తేదీన చింతలపల్లి, 6వ తేదీన కుడిపల్లి గ్రామాదులలో ప్రత్యేకమైన ఊరేగింపులు జాతీయగీతాలు పాడుకుంటూ నినాదాలతో తీసినారు. గండ్రపల్లి నర్సయ్య నారాయణరావు, నల్లపుపిడ్చయ్య, యంగంటి కిష్టయ్య, రాజయ్య, శ్రీరాం అప్పయ్య, బజార్దన్‌రావు గారలు కాంగ్రెసు సంస్థకేసిన కృషి పంచవర్ష ప్రణాళిక ద్వారా జరుగు సౌకర్యములు తెలిపి కమ్యూనిస్టులు చేసే మోస ప్రచారముల నమ్మక కాంగ్రెసుకే మీ ఓటువేసి పద్నాలుగు యోగము చేయగలందులకు కోరినారు తర్వాత శాంతినికేత వర్ధన దళము వారిచే బుర్రకథ చెప్పబడెను.

1- 2- 1957న రామకృష్ణపురతండ 3- 2 57న రామవరము, 5- 2-57న పాలాల, 6- 2- 57న కొడకండ్ల గ్రామాదులలో రాత్రి గం- 8 లకు ప్రత్యేకమయిన యోగింపులుతీయబడెను. శ్రీ- మధుసూదన్ రావు, ఎం. వెంకటయ్య, శ్రీ- మధుసూదన్ రెడ్డిగారలు, కాంగ్రెసు ధనికవర్గమునకు చెందినది కాదని పీడిత ప్రజానీకముకు ఎంతయో మేలు చేసినదని, కమ్యూనిస్టుపార్టీ చేయు అవినీతి పనులను పేర్కొని వారుచేయు మోస వర్తనములను నమ్మక కాంగ్రెసుకే ఓటువేయ గలందులకు తెలిపిరి. ఆ తర్వాత నేతాజీ దళమువారిచే బుర్రకథ చెప్పబడెను.

5-2-1957న పాలకుర్తి, 6-2-57న నీర్నాల గ్రామాదులలో ఘనమైన స్వాగతముతో యస్- యతిరాజారావుగారిని లహిరంగసభా వేదికపైకి తీసుకొనివచ్చిరి. యస్- యతిరాజారావు, రాగి నిస్సింహులు గారలు కాంగ్రెసు చేసినసేవ తెలిపిరి- ఆ తర్వాత నీర్నాల శ్రీరాములు దళము వారిచే బుర్రకథ చెప్పబడెను.

మెదక్ జిల్లాలో

మెదక్ జిల్లా ప్రముఖ కార్యకర్తయైన శ్రీయుత బుచ్చు వెంకటేశ్వర గుప్తగారు, శ్రీ గడీం మల్లయ్య, శ్రీ విద్యామిత్ర మున్నగు తమతర కార్యకర్తల సహితముగా ఎల్లపరం, రుంవల్లి, అంకెపల్లి, గోల్గారం, కోశాపురం, కెట్టూరు మున్నగు గ్రామముల ఇటీవల పర్యటించిరి- ప్రతిగ్రామమునందు ప్రజల మితయత్నాహముతో శ్రీవారికి ఘనమైన స్వాగతమొనగిరి. కాంగ్రెసు అభ్యర్థికి పోటీ చేయుచున్న వారిలో ముఖ్యులైన స్వతంత్ర అభ్యర్థి విషయమై ప్రతి గ్రామమునందును విపులముగా చెప్పిరి- స్వతంత్ర అభ్యర్థులకు ఒక ధ్యేయము గాని, సిద్ధాంతముగాని, వారి వెనుక ఒక సంస్థగాని యుండదు కావున వారు ప్రజల కోరికల నెరవేర్చ జాలరనియు, గతివరకు కాంగ్రెస్ సంస్థలోనే యుండి కాంగ్రెసు యోగ్యతీర్పునకు వ్యతిరేకము చేయు మని ఖరారు నామాలు ప్రాసియిచ్చి టీటు దొరుకనంత మాత్రమునన తాను వ్రాసియిచ్చిన యోగ్యతారు నామాను తిరుగబడి పోటీచేయువారు ప్రజాసమక్షమునుంచి పోటుతీసుకొనుటకై చేయుచున్న వాగ్దానములకు వారెట్లు కట్టుబడి యుండెదరని శ్రీ గుప్తగారు తెలిపిరి. స్వతంత్ర అభ్యర్థికి కాంగ్రెసుతో యేలాటి సంబంధము యుండజాలదు- వారు కాంగ్రెసు నుంచి బహిష్కరింపబడుదురని తెలిపిరి- యితర గుర్తులు పెట్టుకొని వచ్చి మేమూహూ కాంగ్రెసు వారలమేనని చెప్పుకొను వారిబాధను ఖండించిరి- ఒక ప్రభుత్వ ఉద్యోగి ఒక్కటే "మాదిరి" మొహర్ వుండునట్లు ఒక సంస్థకు ఒకటే చిహ్నము వుండును కాని రెండుగుర్తులు వుండజాలవు- కావున కాంగ్రెసు గుర్తు కానితో రెండ్లతప్ప వేరే యుండదని చెప్పిరి. ఆయా గ్రామ ప్రజలందరు తప్పక కాంగ్రెసు గుర్తయినరెండ్ల పెట్టెలో మాత్రమే వోటు వేయవలసిన వాగ్దానము చేసిరి.

ఇనాయత్ జంగ్ దేవిడీలో 23 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు హజ్ అలీసాహెబ్ 1400 వ జయంతి షియాయువజనసంఘ ఆధ్వర్యంలో జరుపబడగలదు. హోంమంత్రి బి. గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

దేశం బాగుపడాలంటే కాంగ్రెసును గెలిపించండి

తిమ్మాపురం గ్రామంలో రంగారెడ్డిగారి సంభాషణ

నూర్యాపేట, ఫిబ్ర 20

ఆర్థిక వ్యత్యాసాలు పోయి సర్వసమత్వంగా దేశం కలుగొంచాలంటే, ప్రజా స్వాతంత్ర్య వ్యవస్థను తీర్చిదిద్దిన కాంగ్రెసు పరిపాలనను ఏర్పరచండి- అందుకు మీ ఓటు కాంగ్రెసుకే యివ్వండి అంటూ ఆంధ్ర ప్రదేశ్ భూమ్యాదాయశాఖామంత్రి గౌ॥ శ్రీ॥ వి.రంగారెడ్డిగారు తమ ఎన్నికల ప్రచార పర్యటన సందర్భంలో తిమ్మాపురం గ్రామంలో సంభాషించారు ఈవిధంగా.

నూర్యాపేట తాలూకా స్థానిక కాంగ్రెసు ముఖ్యులు- శ్రీ రౌతు రాజేశ్వరరావు, వి- మూటా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుందూరు కృష్ణారావు మొదలగు ప్రముఖులు మంత్రిగారికి తాలూకా గూర్చిన వివరాలు, ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టు పార్టీవారు గ్రామములో గావించే అసత్య ప్రచార దుష్ప్రవర్తనలను వివరించారని తెలుస్తున్నది. తర్వాత నల్లగొండ జిల్లా పర్యటనకై వెళ్ళారు వీరు.

ఆహార పదార్థాలపై ఆక్ట్రాయి పన్ను

త్వరలో తగ్గింపబడే అవకాశం

హైదరాబాదు, ఫిబ్ర 20

నూతన ఆర్థిక సంవత్సరపు మున్సిపల్ బడ్జెటును దర్శించడానికి కార్పొరేషన్ మొదటి సాధారణ స్థాయిసంఘము స్టాండింగ్ కమిటీ చైర్మెన్ అబ్దుల్ అజీజ్ అనగా కాలంలో ఆహారపదార్థములపై ఆక్ట్రాయిపన్ను తగ్గింపబడగలదని అన్నారు.

ఆక్ట్రాయిపన్నుల నవరించుటకు ఏర్పరచబడిన కమిటీ ఈ సమస్యను ఆలోచిస్తున్నది. ఆహార పదార్థాలపై ఆక్ట్రాయిపన్ను తొలగించడంవల్ల ప్రజలు ఇబ్బందులు కాచిన విషయం కమిటీ గమనించినదని తెలిపారు. ఆహారపదార్థాలపై ఆక్ట్రాయి పన్ను అసలే కూడదని అట్లు సాధ్యం కానిచో తగ్గించవన్నా తగ్గించాలని కార్పొరేషన్ కోరుతున్నది-

కస్తూరిబా గాంధి జాతీయస్మారకట్రస్టు

మహిళాసంక్షేమానికై చేయబడిన నిర్మాణాత్మక కృషి

హైద్రాబాద్, ఫిబ్ర 20

కస్తూరిబాగాంధి జాతీయస్మారక ట్రస్టు 31 గ్రామసేవ శిక్షణ విద్యాలయాలను ఎనిమిది మంత్రసానిశిక్షణ కేంద్రాలను, 61 వైద్యకేంద్రములను, 93 ప్రసూతి మరియు గ్రామసేవ కేంద్రాలను నడుపుతున్నది. ఇందు 660 మంది కలు పూర్తికాలము పనిచేస్తున్నారు.

1945 నుండి 56వరకు కస్తూరిబా ట్రస్టు 2724 కార్యకర్తలకు శిక్షణ యిచ్చింది. వీరిలో 2389 మంది గ్రామసేవికలు, 335 మంది మంత్రసానులు. ట్రస్టు రాజ్‌కోట్, ఫరీదాబాద్, వర్దాగ్రామాలందు పునరావాస శిబిరాలను నిర్వహించింది- గత 9 సంవత్సరాల నుండి తమిళనాడులో కుష్ఠువ్యాధివారణకేంద్రాన్ని నిర్వహిస్తున్నది.

1956 లో 53 కేంద్రాలలోనూ 31 క్రొత్తవి స్థాపించబడినవి. 1270 మంది స్త్రీలు 21 విద్యాలయాలలో శిక్షణ పొందుతున్నారు. వీరిలో 231 మంది ట్రస్టుకార్యకర్తలు, 945 మంది కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పథకాన, 93 మంది కమ్యూనిటీ ప్రాజెక్టులు, ఇతర ప్రభుత్వశాఖల పథకాన.

8 వ సంయుక్త వారము



(Trupix ఫిల్మి యా వారి కానుక.

4 వ సంయుక్త వారము

అంతనగరముల, ప్రేక్షకులు పొగడుచున్న మహత్తర చిత్రము.

ఆర్. చంద్రా వారి

“బసంత్ బహార్”

తా॥ విశ్వజిత్, భారత్ భూషణ్, లీలావత్సన్, చంద్రశేఖర్.

దిల్ షాద్ లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(Cima) రషీద్ మెహతా అండ్ కో విడుదల.

రేపు సా॥ 2-30 గం॥ నుండి బ్రహ్మాండమైన విడుదల.

పదిహేండ్ల బాలుడు తన భక్తి, విశ్వాసముచే మృత్యువును జయించిన పౌరాణిక గాథ.



తా॥ నాగయ్య, పుష్పవల్లి, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, రఘురామయ్య, బాలసరస్వతి.

సాగర్ హైద్రాబాద్. & ప్యారమౌంట్ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్ చంద్రకాంత్ - రాయచూర్

రోజ్ - కరీంనగర్ ప్రభాత్ - ఖమ్మంమెట్టా

తి వ వారము లక్ష్మి గుల్బర్గా.

(Cima) నవయుగ రిలీజ్.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్- గవర్నమెంటు- సాముదాయక అభివృద్ధి తెలంగాణ జిల్లాలలో జాతీయ విస్తృతసేవ ఉద్యోగములు - దరఖాస్తులు కావలెను.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జిల్లాలలో రెవిన్యూ ఎక్స్టెన్షన్ సర్వీస్ బ్లాకులకొరకు 170 విలేజ్ లెవల్ వర్కర్లకొరకు 1957 సం॥ ఫిబ్రవరి 28 వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జిల్లాలలో 15 సంవత్సరములకు తక్కువ లేకుండా నివసించియున్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు టెక్నిక్ వ్యవసాయములో 12 మాసములున్నూ, అటుపిమ్మట విస్తరించే పద్ధతులలో (ఎక్స్టెన్షన్ పద్ధతులలో) 6 మాసములున్నూ శిక్షణ పొందవలెను. శిక్షణ తృప్తికరముగా ముగిసిన పిమ్మట, అభ్యర్థులు ఖాళీలుపడ్డచోటనున్న విలేజ్ లెవల్ వర్కర్లుగా నియమింపబడుదురు:

యోగ్యతలు:- మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులై కాలేజి కోర్సుకు అర్హత కలిగిన అభ్యర్థులు గాని లేక ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జరుపు మిస్టీరియల్ సర్వీస్ పరీక్షకు కూర్చొనుటకు కావలసిన కనీసపు విద్యాయోగ్యతలు గాని కలిగియున్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను. వీరు తెలుగు భాష చదవి, వ్రాయుటలో జ్ఞానమును కలిగి యుండవలెను.

వయస్సు:- 1957 సం॥ ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి 18 సంవత్సరముల వయస్సు పూర్తి చేసి యుండవలెను మరియు వీరికి ఆదే తేదీకి 30 సంవత్సరముల వయస్సు పూర్తి కాకుండా వుండవలెను మిలిటరీ అభ్యర్థుల విషయములో ఎలాగైతేనేమి వారు మిలిటరీలో చేసిన సేవ గాక అపరమున్నరెండల అనుగ్రహముచే యివ్వబడిన మరియొక 3 సంవత్సరములు వారివయస్సులో రియాయతి ఉంటుంది.

ఇన్‌టర్‌వ్యూ (సమావేశము):- దరఖాస్తులు పెట్టుకొన్న అభ్యర్థులు ఎన్నికకమిటి ముందర ఉ॥ 10-0 గంటలకు గవర్నమెంటు ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు శాఖ కార్యదర్శిగారి కార్యాలయములో వారికి చెందిన జిల్లాల ఎదుట సమావేశపరచిన తేదీలయందు హాజరు కావలెను. ఈ కలయిక ఎన్నిక నదుపుకొరకు చేయబడినదిగాని, శిక్షణ పొందిన తరువాత ఎన్నుకొనబడిన అభ్యర్థులను ఉద్యోగములో నియమించుటకు కాదు.

జిల్లాలు	తేది
నిజామాబాద్, మహబూబ్‌నగర్ వరంగల్, అదిలాబాద్, అండ్ నల్గొండ	13-3-1957
హైదరాబాద్, మెదక్, కరీంనగర్, మరియు ఖమ్మంజిల్లా.	14-3-1957

ఇన్‌టర్‌వ్యూకొరకు అభ్యర్థులు చేసిన ప్రయాణపు ఖర్చులు ఇవ్వబడవు. ఇన్‌టర్‌వ్యూకొరకు వేరే ప్రత్యేక సూచన ఉండదు.

షరతులు మరియు నియమములు:- ఎన్నుకొనబడిన అభ్యర్థులు శిక్షణ తృప్తికరముగా పూర్తిచేసి, విలేజ్ లెవల్ వర్కర్ గా నియమింపబడినప్పుడు, మామూలు అలవెన్సులుగాక నెలకు కాంట్రాక్టు స్కేలు రు. 45-3-60-2-100 లో జీతము ఇవ్వబడును యోగ్యమైన పని నిర్వర్తించిన అభ్యర్థులు నెలకు రు. 100-5-120/- జీతము గల సెలెక్షన్ గ్రేడుకు ప్రమోషన్ పొందుదురు.

శిక్షణకోర్సులకు నియమితులైన అభ్యర్థులకు వ్యవసాయపు బేసిక్ శిక్షణశాలయందు నెలకు రు. 30/- లున్నూ, విస్తరించేయ శిక్షణశాలయందు నెలకు రు. 50/- లున్నూ స్టయిపెండు ఇవ్వబడును.

బేసిక్ వ్యవసాయములో శిక్షణకొరకు పంపింపబడిన ఒక నెల తరువాత శిక్షణపొందిన అభ్యర్థులు చేసిన అభివృద్ధిని చూసి, ప్రీ సెలెక్షన్ కమిటివారు పనికిరాని అభ్యర్థులను తీసివేయుదురు.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు అపాయింట్‌మెంట్ చేయబడిన తరువాత విలేజ్ లెవల్ వర్కర్లుగా నాలుగు సంవత్సరములకు తక్కువ లేకుండా పనిచేయవలెను.

అభ్యర్థులు, శిక్షణకేంద్రములలో చేరునప్పుడు, గవర్నమెంటు చే నియమింపబడిన నిర్ణయించిన ఫారములో తాము, తమ తల్లి దండ్రులు లేక గార్డియన్లు కలసి శిక్షణకాలమందు అభ్యర్థులకు యిచ్చిన స్టయిపెండును, అభ్యర్థులు శిక్షణ కాలమధ్యలోగాని లేక శిక్షణకాలము తృప్తికరముగా ముగించిన తదుపరి నాలుగు సంవత్సరములలోగాని వదలి వెళ్ళి రెండల, పదస్టయిపెండును ఒంటరిగా గాని లేక జాయింటుగా గాని తిరిగి చెల్లించుటకు బాధ్యులమని ఒక ఒడంబడికను అమలు జరుపవలెను,

దరఖాస్తులు:- దరఖాస్తులు సాధారణ కాగితము మీద ఈ క్రింది సూచనలు కలిగియుండవలెను.

(1) అభ్యర్థిని పూర్తిపేరు.
(2) " తండ్రిపేరు.
(3) క్రిస్తుకపు అడ్రసు.
(4) ఇంటి అడ్రసు.
(5) పుట్టిన తేదీ స్థలము.
(6) విద్యాయోగ్యతలు:- 10 సం॥ ల వయస్సు నుండి చదివిన కాలేజీలు, సంవత్సరములు పాఠశాలలు సంవత్సరములు తెలుపవలెను.
(7) క్రిందటి 5 సంవత్సరములలో, అభ్యర్థి ఒక సంవత్సరము కంటే ఎక్కువకాలము ఉన్న అడ్రసు.
(8) ఉద్యోగము ఇదివరలో చేసినయెడల నూటి వివరములు.

ప్రతి అభ్యర్థి గవర్నమెంటు ట్రెజిరీలో గాని లేక స్టేట్ బ్యాంకులో గాని రు. 2/- లు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటుకు జమకట్టవలెను.

"కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల తరపున యల్.బి.వి. నసూత్రు- నేషనల్ ఎక్స్టెన్షన్ సర్వీస్ అండ్ లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు (ఎ) కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు (బి) ఇతర ప్రాజెక్టులు"

ఇట్టి జమ చాలాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను. నిన్నుజాతి, కొండతరగతి; లేక వెనుకబడ్డ తరగతికి చెందినవారమని చెప్పు ఎడల అభ్యర్థి వారి దరఖాస్తులో ఈ విషయము స్పష్టముగా తెలుపవలెను. ఈ తరగతికి చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరములేదు. దరఖాస్తులు అసిస్టెంటు గవర్నమెంటు కార్యదర్శి, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ శాఖ, హైదరాబాద్-(1) అడ్రసుకు పంపవలెను. ఒక గెజిటెడ్ ఉద్యోగిచే సంతకము చేయబడిన నివాసపు సర్టిఫికేటు కూడ జతపరచి పంపవలెను.

యాధిచేయబడిన యోగ్యతాపత్రముల నకళ్ళు మాత్రమే జతపరచి పంపవలెను.

దరఖాస్తులలో పైన చెప్పబడిన ఏ సమాచారము గాని లేనియెడల అట్టివి నిరాకరించబడును.

అడిషనల్ డెవలప్‌మెంట్
కమిషనర్ అండ్ కార్యదర్శి.

గ్రామ వార్తలు

నమ్మూరయందు బాలభటుల క్యాంపు

రాయికల్, 16-2-57

ప్రాథమిక పాఠశాల రాయికల్, బాలభటుల శ్రీ మాధవరెడ్డిగారు, బాలభట ఉపాధ్యాయులగారి ఆధ్వర్యమున నమ్మూరు తాలూకా వరంగల్ యందలి జేవాలయ ఉత్సవమున 14-2-57 న మొదలైన, 16-2-57వరకు తమ విధ్యుక్త కర్మములను నిర్వహించినారు- శ్రీ చంద్రశేఖరిగారు వారికి సహాయకులుగా నుండిరి.

మదీన దర్‌బార్ అగర్ బత్తి

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

ఆటల పోటీలు

చిందోడు, ఫిబ్రవరి 20

మాడ్‌నగర్ తాలూకాలో చేరిన చిందోడు గ్రామంలో తేది 13-2-57 నాడు ప్రాథమిక పాఠశాల బాలబాలికల ఆటలపోటీ జరిగినది- అందులో 1- పుడిత్యాల, 2- పెద్దపెంకి దన్న, 3- కొనదర్తి, 4- తంగెడపల్లి పాఠశాలల బాలబాలికలుపాల్గొనిరి గ్రామ పంచాయితీ కమిటీ నుంచి కొన్ని ఆటలు పెట్టించిరి. వాటికి బహుమతులుకూడ యివ్వబడెనుమిగతా ఆటలకు ప్రభుత్వంజేబహుమతులు యివ్వబడెను.

'ఎన్నికలు' నాటక ప్రదర్శనం

జడ్‌చర్ల, ఫిబ్రవరి 20

ఫిబ్రవరి 15వ తేదీరాత్రి 10గంటలకు స్థానిక గంజ్‌లో కృష్ణా జిల్లా బాపట్లవాస్తవ్యులగు శ్రీ వెంకట్రావుగారు రచించిన 'ఎన్నికలు' అను నాటకము ప్రదర్శింపబడినది- ఈప్రదర్శనాన్ని గ్రామప్రజలంతా తిలకించారు. తదువాత జి- బంగయ్యగారు నాగర్‌కర్నూలు తాలూకా నియోజకవర్గపు అభ్యర్థియగు శ్రీయుత కె జనార్దన

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ స్వామివారి బ్రహ్మోత్సవం

యాదగిరి, ఫిబ్రవరి 20

నల్లగొండ జి॥ భువనగిరి తా॥లో యాదగిరిగుట్టపైగల శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవము మన్మథనామ సం॥ ఫాల్గుణ శు॥ 2 బుధవారము 3 మార్చి 1957 నాడు ఫాల్గుణ శు॥ 12బుధవారం 13 మార్చి 1957 వరకు ఈ దినము కార్యక్రమముల ప్రకారము జరుపబడును.

3 3 57 ఉదయం వస్త్రాభరణము సాయంత్రం అంకురార్పణము. 4-3-57 ఉ॥ధ్వజారోహణం సాయంత్రం భోపూజ దేవతావ్వాహనం హనుమంత వాహనం. 5 3 57 ఉ॥ హనుమంత వాహనం సాయం॥ హనుమంత శేష వాహన శేష. 6-3-57 ఉ॥ హనుమంత వాహనం సాయం॥ హనుమంత వాహన శేష. 7-3-57 ఉ॥ హనుమంత వాహనం సాయం॥ హనుమంత వాహన శేష. 8 3 57 ఉ॥ హనుమంత వాహనం సాయం॥ హనుమంత వాహన శేష. 9-3-57ఉ॥హనుమంత వాహనం సాయం॥ హనుమంత అశ్వవాహన శేష ఎదురుకోళ్ళు. 10-3 57 ఉ॥హనుమంత వాహనం హనుమంతశేష సాయం॥ హనుమంత వాహన శేష రాత్రికి తిరుకల్యాణము. 11 3-57 ఉ॥ హనుమంత కొండ గరుడశేష సాయంత్రం హనుమంత రాత్రికి విమానరథోత్సవము 12-3-57 ఉ॥ హనుమంత పూర్ణాహుతి చక్రతీర్థ శేష మరియు భూరి నంభావన విద్వత్సభ సాయం॥ దోపుత్సవం త్రిపుష్కరయాగం దేవతావిసర్జన రాత్రి శృంగార దోలోత్సవము. 13-3 57 ఉ॥ శతఘటాభిషేకము. 5-3 57 నుండి 8-3 57 వరకు వేదాధ్యయనము. విద్వద్గోష్ఠి, కవితాగోష్ఠి మరియు హరికథలు జరుగును. 9-3 57 నుండి 12-3 57 వరకు సుప్రసిద్ధ విద్వాంసుల సంగీతనృత్యగాననాటకములు, హరికథా కాలక్షేపములు మొదలగునవి జరుగును.

కాంగ్రెసు ప్రచారము

ఆలేరు, 20-2-57

ఆలేరు నియోజకవర్గమైన "కుర్యాల, మాధాపురం, వల్లెంపాడ్, బొమ్మలరామారం, రాంలింగంపల్లి, జలాల్‌పురం మొదలగు గ్రామాలలో" తాలూకా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ పూచిరెడ్డిగారు, సభ్యులైనయాదగిరిరెడ్డిగారు పర్యటిస్తూ కమ్యూనిస్టులకు భయపడవద్దని నిరాడంబర, నిస్వార్థ కార్యకర్తలయిన శ్రీ పున్నారెడ్డిగారిని గెలుపించవలసిందిగా కోరారు.

కాంగ్రెస్ యెన్నికల ప్రచారం

జడ్‌చర్ల, 20-2-57

నారాయణపేట్ తాలూకా నియోజకవర్గపు కాంగ్రెస్ అభ్యర్థి గారైన శ్రీయుత కె. జనార్దన్‌రెడ్డి గారు జడ్‌చర్ల తాలూకాలో ఈక్రింది గ్రామాలలో పర్యటించిరి-

తేది 15-2-57న మూసాపేట, గొల్లపల్లి, గొంపులాపురం, యార్లపల్లి, కోడుగల్, లింగంపేట, మెకోండ, అమ్మాపల్లి, కొదుపర్తి, గంగాపురం, తేది 16-2-57న రాజాపురం, బుచ్చెనకలు, చెన్నపల్లి, కానాపురం, కిర్నులాపురం, రాయపల్లి, పోలెపల్లి, పల్లూరు, పుదండాపురం, కిష్టాపురం, తేది 17-2-57 న మునగాలపల్లి, ఆలూరు, బూర్గుపల్లి.

ఈ గ్రామాలలో శ్రీయుత కె. జనార్దన్ రెడ్డిగారికి మరియు కార్యకర్తలకు ఘనమైన స్వాగతము ఇవ్వబడినది. జరుగబోయే ఎన్నికల విషయాలను గురించి దేశ సౌభాగ్యము రెడ్డిగారిని గెలిపించవలయునని వీరు యింతవరకు చేసిన సేవను ప్రజలకు వివరించిరి. గ్రామ ప్రజలంతా కాంగ్రెసు అభ్యర్థికే ఓటు యిచ్చి దేశ సౌభాగ్యానికి తోడ్పడుతామని హామీ యిచ్చిరి-





సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

ఈక్రింద నుదహరించిన పనిని చేయుటకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరు శాఖ) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌వారు 8-3-57 తేది మ॥ 1-0 గం. వరకు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

	అంచనా మొత్తం.	డిపాజిట్ డబ్బు
(1) సికింద్రాబాద్ ప్రధానదలం ప్లాన్ నెం. ఆర్ 100945/A కు. 0-8 మైలు మధ్యన 9'' వందలు 6'' ల ఎత్తుగల ఇటుక రాయి కాంపౌండు గోడను కట్టి పైభాగమున గ్లాసుముక్కలు అమర్చవలెను.	రు. 2,80,400	10,000/-

డివిజనల్ ఇంజనీరు, సెంట్రల్ డివిజన్ కార్యాలయము నుండి టెండరు ఫారములు ధర రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి నిర్ణీత ఫారమును పొంది టెండరు పంపవలెను. టెండరు ఫారమునకు చెల్లించిన డబ్బు ఎట్టి పరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు.

టెండరుఫారమును మార్చుటకు వీలులేదు.

టెండరుదారు తన టెండరుపెంట ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ ఒరిజనల్ లేక దానికి సంబంధించిన అధికారపూర్వక నకలు చెల్లించుటకు తగిన ఆదాయము కలిగియుండని యెడల ఇన్‌కంటాక్స్ ఆఫీసువారే సంతకము చేయబడిన న్యాయపూర్వకమైన పత్రమును జత పరచవలెను.

టెండరు ఫారములు 7-3-57 తేది మ॥ 1-0 గం॥ తరువాత ఇవ్వబడవు.

పైన చూపబడిన డిపాజిట్ డబ్బును నగదుగాగాని, లేక ఈ క్రింది రూపములలోగాని అందజేయవచ్చును.

(1) డిపాజిట్ రసీదులు, పేఆర్డర్లు, డిమాండ్ డ్రాఫ్టులు, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీ బాండ్స్.

(2) షెడ్యూల్డు బ్యాంక్ ద్వారా ఇవ్వబడు గ్యారంటీ బాండులు ఈ దిగువ షరతులకు లోబడి ఉండవలెను:-

(I) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధృవపరచన్నూ పంతకము చేయు బాండుల విషయములో, ఫిదైర్ లోపమున్నయెడల రైల్వే వారికి అట్టి నష్టమును చెల్లించుట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాధ్యతయై ఉండగలదు.

(II) బ్యాంకులు ఇచ్చు గ్యారంటీ విషయములో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియావద్ద అవసరమైన గవర్నమెంటు సెక్యూరిటీల నగదు డిపాజిట్లు ఉంచబడవలెను. అట్టి బాండుల అంగీకరించవచ్చునని రైల్వే వారికి రిజర్వ్ బ్యాంక్ నలభఇవ్వగలదు. మరియు అధికార పూర్వకమైన రసీదును టెండరుపెంట జతపరచవలెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు, (స్టాక్ సర్టిఫికెట్లు, బేరర్ బాండ్లు, ప్రామిసరీ నోట్లు, వగైరా సర్టిఫికెటు మొ॥) అంగీకరించబడవు.

టెండర్లు 8 3 57 తేదీన సికింద్రాబాద్ కార్యాలయములో మ॥ 3-0 గం॥ తెరువబడును.

మండలి అధ్యక్షునికృషి విఫలమైతే

నగరవార్తలు

ముండి మీర్ ఆలమ్‌కి చేరే నాలుగు మార్గాలు కార్లుమున్న మనాటి ప్రయాణంవల్లా, కాలినడకనడిచే జనంవల్లా కూడా చాలానమ్మర్గంగావుంటున్నాయని హైదరాబాదు పోలీసు కమీషనరు నోటీసై జేస్తున్నారు. ముండీ ప్రతిదినమూ దర్శించే యాత్రికులకు అసౌకర్యమూ, ఇబ్బందీకలుగకుండా చూసే నిమిత్తం ముండీ మీర్ ఆలమ్‌కి చేరే దినవ నాలుగు రోడ్లు, వాటి నుండా విరళమైన జట్లూ నడవడానికి వీలులేకుండా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గం॥ సాయంకాలం 6 గం॥ మధ్య లుండ్ చేయబడతాయి. ఈ ఏర్పాటు వెంటనే అమలులోనికి వస్తుంది.

1. 'టి' జంక్షన్ మూసీ నదీ నుంచి ముండీ మీర్ ఆలమ్‌కి.
2. ఫతుల్-ముక్కిగడియారం స్తంభంనుంచి ముండీ మీర్ ఆలమ్‌కి.
3. ఇరానీగల్లీ గేటునుంచి ముండీ మీర్ ఆలమ్‌లోపలికి ప్రవేశం లేదు.
4. ముండీ మీర్ ఆలమ్ ఆవరణం యాత్రత్తు.

... ...

రాబోవు సాధారణ ఎన్నికల సంకర్షంలో పోలింగు యేర్పాట్లు, పోలింగు కేంద్రాలు యేర్పాటు చేసిన స్థలాలు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి విషయాలకి సంబంధించిన సమాచారం తెలుపుమని ప్రజలూ, రాజకీయ పార్టీలూ ప్రభుత్వాన్ని కోరుచున్నారు. వారిసందేహాలను తెలుసుకొని వెంటనే వాటిని నివృత్తి చేయడం నిమిత్తం సెక్రటేరియట్‌లో ఒక కంట్రోల్ రూమ్ పని చేయాలని వుత్తరువు చేయబడింది. అది రాత్రింబగళ్ళు పనిచేస్తుంది. దానిలో ఒక టెలిఫోన్ వుంటుంది. దాని నంబరు 2712. ఈ కంట్రోలు రూమ్ 1957 ఫిబ్రవరి 20 వ తేదీ నుంచి పని ప్రారంభిస్తుంది. ప్రజలు గాని రాజకీయ పార్టీలు గాని తమకు సందేహాలను దీనిద్వారా నివృత్తి చేసుకోవచ్చును.

... ...

ప్రాథమిక చేనత సహకార సంఘములు హైదరాబాద్ చేనత సహకార సంఘములక్రింద నడిచే షాపులలోనూ ప్రభుత్వ విక్రయ కేంద్రాలలోనూ అమ్మకమయే చేనేత నూలు బట్టల అమ్మకంపై రూపాయికు 2 అణాల (ఇదివరకు 1న్నర అణాలు మాత్రమే) చొప్పున ప్రత్యేకమైన రిబేటును ఇవ్వడానికి అనుమతించబడింది. ఈ సౌకర్యం 15-2-1957 నుంచి 14-5-1957 వరకూ అమలులో వుంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమలు, వాణిజ్య శాఖ నిర్దేశించిన విధానానికి లోబడి రిబేటు సొమ్ము ఇవ్వబడుతుంది.

మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి పర్యటన

కొండగడువ, ఫిబ్రవరి 20

17 వ తేదీన శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు ఎన్నికలనందర్భంలో ఉదయం 9-30 గంటలకు అడ్డగూడూరు గ్రామములో బహిరంగ సభ జరిపి కొండగడువ గ్రామదారి నుంచి మోత్కూరు గ్రామమునకు బహిరంగసభ జరుపు నిమిత్తమై శ్రీ కండి వెంకటరెడ్డి (రామన్నపేట నియోజకవర్గానికి) శాసనసభ అభ్యర్థి గారితో వెళ్ళుచుండ ఈ కొండగడువ గ్రామప్రజలు పగలు 3-20గంటలకు శ్రీవారిని తమ గ్రామమునకు రావలసిందిగా అత్యంతసంతోషంతో శ్రీమతులు పుత్రులు పిల్లలు కాంగ్రెసు జండాలతో 41 జతల ఎడ్లబండితో మేళతాళవాద్యములతో శ్రీవారికి పుష్పమాలలు సమర్పించి ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించుతామనే జయజయ నినాదములతో ఊరేగింపుతో మహావైభవంగా బహిరంగసభ జరిపిరి- సభలో వెంకట శ్రీయుత కండి వెంకటరెడ్డిగారు మంత్రిగారి పరిచయ ఉపన్యాసం జరిపిరి. తదనాతరం మంత్రిగారు ఉపన్యసించి 4-30 గంటలకు సభముగించి మోత్కూరు వెళ్ళారు,

పల్లెల్లాంటి రెండవ సంవత్సర ప్రణాళికాకాలంలో ప్రజలు సుఖపడాలంటే కాంగ్రెసును గెలిపించాలని ప్రజలను కోరిరి.

వీరికంటే ముందు జడ్‌చర్ల పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీయుత కొత్త శేషులు సభ్యులగు శ్రీయుత యోగానందం- శ్రీ బి రంగారావు గారు మరియు శ్రీ బి- బుచ్చయ్య గార్లు పురపరిపాలనలో రెండవ సంవత్సర ప్రణాళికాకాలంలో ప్రజలు సుఖపడాలంటే కాంగ్రెసును గెలిపించాలని ప్రజలను కోరిరి.

ప్రపంచ వ్యాయస్థానం

కాశ్మీర్ సమస్యపై కొలంబియా ప్రతినిధి ఉరిటియా అభిప్రాయం

న్యూయార్క్, ఫిబ్రవరి 19

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో ప్రతిపాదించబడిన నాలుగు రాజ్యాల తీర్మానానికి సోవియట్ ప్రతినిధి ప్రతిపాదించిన సవరణలను పాకిస్థాన్ మరియు పశ్చిమ రాజ్యాలు నిరాకరించాయి. సోవియట్ సవరణలు ఈ తీర్మానాన్ని నీటగలిపేలా ఉన్నాయని ఇవి వ్యాఖ్యానించాయి.

గతరాత్రి కాశ్మీర్‌పై చర్చ జరిగినప్పుడు కొలంబియా ప్రతినిధి ఫ్రాన్సిస్‌కో ఉరిటియా నాలుగు రాజ్యాల ముసాయిదా తీర్మానానికి తన సవరణలు ఏమిటో వివరించారు. కాశ్మీర్ సమస్య ప్లబిసైట్ ద్వారా తేల్చబడాలో లేక న్యాయపరమయిన ప్రపంచ న్యాయస్థానం ముందుకు తీసుకొని వెళ్ళబడాలో నమితి నిర్ణయించాలన్నారు. సోవియట్ సవరణల తిరస్కరిస్తూ మండలి అధ్యక్షులు ఇండియా పాకిస్థానను వెళ్ళదలుస్తే వెళ్ళనివ్వాలని ఈసమస్యా పరిష్కారానికి కాలపరిమితిని నిర్ణయించే విషయం అతనికే వదలివేయాలన్నారు. తీర్మానం నుండి ప్లబిసైట్ మరియు కాలపరిమితి అన్న అంశాల తొలగించాలని రష్యా సవరణను ఇకను సమ్మతించలేదు.

ఇది చాలా సున్నితమైన విషయం. మండలి అధ్యక్షులు వెళ్ళి ఉభయ పక్షాలతో సంప్రదించి ఒక అంగీకారాన్ని కుదర్చవలిసిందిగా కోరారు. లేకపోతే విషయాన్ని ప్రపంచ న్యాయస్థానం ముందుకు తీసుకొని వెళ్ళవచ్చునా అని అన్నారు ఇతను.

(1 వ పేజీ తరువాయి.)

పార్టీ సూత్రధార శాంతి సౌభ్రాతృత్వ సంస్థలు సోషలిస్టు సమాజమును ప్రజలకు చేకూర్చ నిల్లుతుందా? లేదా.

"ఇంక యితర జాట్రీల సంగతి ఆలోచించుదామా అంటే, అన్నీ పునాదులు లేని భవనముల లాంటివి. ముఖ్యంగా బట్టి పుట్టిన్నో అస్తమించి నట్టి. అందుచేత మీరంతా ఒక్కటై కాంగ్రెసుకు ఓటు వేయడంద్వారానే మీ మనస్సాక్షిని ధర్మమును నిర్వర్తించిన వారగుదురు. అట్లుచేసినచో మీ అభివృద్ధికి, దేశాభివృద్ధికి, ప్రపంచ శాంతికి దోహదము చేసిన వారగుదురు. శాంతియత సమాజపన విధానానికి మీసమ్మతి తెల్పినట్లవుతుంది. మీ సదభిప్రాయశక్తిని శక్తిగా వినియోగించుదురుగాక యని ప్రార్థన."

రేపు సా॥ 2-30 గం॥ నుండి విడుదల.

ప్రతి భారతీయ కుటుంబమును ఆకర్షించెడు
పౌరాణిక గాథ
ఇప్పుడు వెండి తెరను అలంకరించును.

కెంపురాజ్ వారి కానుక

నలదమయంతి

[తెలుగు]

తా॥ భానుమతి- కె. పురాజ్- రేలంగి- నాగయ్య- ముఖ్యాతిథులు.

ఒకే పర్యాయము:

కమల్ ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

లక్ష్మి వరంగల్.

పూర్ణా రిలీజ్.

సేటిరాత్రి సేటిరాత్రి

మోడరన్ థియేటర్స్ సమర్పించు

"రాణి రంగమ్మ"

తారాగణం- [illegible] ఎమ్.ఎస్. రామ, జెమినీగణేశ్, [illegible], అంగముత్తు.

కమల్ టాకీస్ ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

(Cima) పూర్ణా విడుదల.

Edited Printed Published by N Narotham Reddy MA. at the Golkonda Publications Ltd. Hyderabad